# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 137, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం -29 - జూలై - 2025




## ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయి: ప్రధాని మోదీ

తమిళనాడులో పర్యటించిన ప్రధాని మోదీ

పలు ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని

భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదుల గూళ్లను నేలమట్టం చేయడంలో కీలక పాత్ర పోషించాయన్న మోదీ

ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.

## మీ అపార్ట్‌మెంట్ మెయింటెనెన్స్‌పై జీఎస్టీ వర్తిస్తుందా..? క్లారిటీ ఇచ్చిన నిర్మలా సీతారామన్



అపార్ట్‌మెంట్ల జీఎస్టీపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత

నెలవారీ మెయింటెనెన్స్ రూ.7,500 దాటితేనే జీఎస్టీ వర్తింపు

సంవత్సర టర్నోవర్ రూ.20 లక్షలు దాటిన అసోసియేషన్లకు మాత్రమే ఈ నిబంధన

జీఎస్టీ చెల్లించాల్సింది అసోసియేషన్లే... ఫ్లాట్ల నివాసితులు కాదని స్పష్టీకరణ

రూ.7,500 లోపు ఛార్జీలుంటే జీఎస్టీ నుంచి పూర్తి మినహాయింపు

## పాలన గాలికి.. ప్రగతి కాటికి.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం



మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ నిర్ణయంపై కేటీఆర్ ఫైర్

ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని విమర్శ

నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని ఆగ్రహం

## వనమహోత్సవానికి ఉమ్మడి ఖమ్మంలో పైలెట్ ప్రాజెక్టు




## మహిళా సంఘాలకు చేపపిల్లల బాధ్యత..

యంగ్ ఇండియాకు 25 ఎకరాలు ఉండాల్సిందే

కొత్తగూడెంలో జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

భద్రాద్రి కొత్తగూడెం: యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి 25 ఎకరాలకు తగ్గకుండా స్థలాన్ని సేకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. 2,600 మంది పిల్లలు ఉండే క్యాంపస్‌లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని, 25 ఎకరాలకు పైగానే స్థలాన్ని తీసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. కొత్తుగూడెంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో భట్టి మాట్లాడారు. హరితహారం పేరుతో విరివిగా మొక్కలు నాటమని గత ప్రభుత్వం చెప్పుకుందని, ఉమ్మడి జిల్లాలో ఏదైనా ఒక మేజర్ పంచాయతీని యూనిట్‌గా తీసుకొని గడిచిన పదేళ్లలో అక్కడ నాటిన మొక్కలు ఎన్ని చేసిన ఖర్చు ఎంత? ఇప్పటివరకు బతికి ఉన్న మొక్కలు ఎన్ని అనే కచ్చితమైన వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ పైలెట్ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఫలితాలను అనుసరించి రాబోయే రోజుల్లో వనమహోత్సవం కార్యక్రమాన్ని లోపరహితంగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

మహిళా సంఘాలకు చేపపిల్లల బాధ్యత..

మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే చేపపిల్లల పెంపకం బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించే యోచనలో ఉన్నట్టు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు. గతంలో నిర్మించిన, మధ్యలో ఆగిపోయిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల వివరాలను గ్రామాల వారీగా సేకరించాలని, వీటిని ఆగస్టు 15లోగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ వానాకాలంలో వరద ముప్పు ఎదుర్కొనేందుకు ఉమ్మడి జిల్లాకు చెందిన అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.



## రూ. కోటి పరిహారం ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు కానీ హరీశ్ రావు ఆగ్రహం

- సిగాచీ పరిశ్రమ ప్రమాద బాధితులకు పరిహార అందలేదన్న హరీశ్ రావు
- బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని అదనపు కలెక్టర్‌ను కలిసిన హరీశ్ రావు
- పరిహారం అందకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారన్న మాజీ మంత్రి

## ఫిడే వరల్డ్ కప్ లో చరిత్ర సృష్టించిన దివ్య దేశ్ ముఖ్... ఫైనల్లో హంపికి నిరాశ



ఫిడే వరల్డ్ కప్ విజేతగా మహారాష్ట్ర టీనేజర్ దివ్య దేశ్ ముఖ్

ఫైనల్లో ట్రైబ్రేకర్ లో ఓటమిపాలైన హంపి

75వ ఎత్తు తర్వాత ఓటమిని అంగీకరించిన తెలుగుతేజం



## పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్ కౌంటర్!

జమ్మూలోని దాచిగామ్ లో ఎదురుకాల్పులు

'ఆపరేషన్ మహదేవ్' చేపట్టిన బలగాలు..

పహల్గామ్ ఉగ్రవాదులు ముగ్గురు హతం

## సింగపూర్ లో టువాస్ పోర్టును సందర్శించిన సీఎం చంద్రబాబు



- సింగపూర్ లో రెండో రోజు పర్యటన
- పలు కార్యక్రమాలతో చంద్రబాబు బిజీ
- సింగపూర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టు
- పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథారిటీ రీజనల్ సీఈఓ విన్సెంట్ తో సీఎం చంద్రబాబు భేటీ

అమరావతి: రెండో రోజు సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దేశం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టును సందర్శించారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టుగా టువాస్ పోర్టును సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తోంది. కాగా, ఏపీలో పెద్ద ఎత్తున తీర ప్రాంతం ఉందని.. తీర ప్రాంతం ఆధారంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న అతిపెద్ద టువాస్ పోర్టును సీఎం బృందం సందర్శించి అధ్యయనం చేసింది. టువాస్ పోర్టు సందర్శనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథారిటీ రీజనల్ సీఈఓ విన్సెంట్ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పోర్టు నిర్మాణం మొదలుకుని పోర్టు నిర్వహణ, కార్యకలాపాలు వంటి అంశాలపై టువాస్ పోర్టు అధికారులతో చంద్రబాబు బృందం చర్చించింది. పోర్టు కార్యకలాపాల నిర్వహణకు ఏఐ లాంటి సాంకేతిక అంశాలను ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ మిగతా..2లో



## ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్నచిన్న విషయాలు పట్టించుకోకూడదు: రాజ్ నాథ్ సింగ్

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్



ఆపరేషన్ సిందూర్ పై సభకు వివరాలు తెలిపిన రాజ్ నాథ్ సింగ్




## ఏపీలో సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయండి సింగపూర్ కంపెనీ చైర్మన్ తో మంత్రి లోకేశ్

- సింగపూర్‌లో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేశ్
- ఎవర్ వోల్ట్ ఛైర్మన్ సైమన్ టాన్ తో లోకేశ్ భేటీ

## ఆపరేషన్ సిందూర్‌తో... భారత్ బలం తెలిసింది

ప్రధాని నరేంద్ర మోదీతూత్తుకుడి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ ప్రారంభం



తూత్తుకుడి విమానాశ్రయంలో టెర్మినల్‌ను ప్రారంభించి, పరిశీలిస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

చెన్నై(ప్యారిస్): ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బలం తెలిసిందని, ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడంలో మేక్ ఇన్ ఇండియా కీలక పాత్ర వహించిందని ప్రధాని మోదీ అన్నారు. మాల్దీవుల పర్యటన ముగించుకున్న ఆయన శనివారం రాత్రి తమిళనాడులోని తూత్తుకుడికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. తమిళుల సంప్రదాయ దుస్తులతో విచ్చేసిన మోదీకి



## విజయవాడ మెట్రోకు టెండర్లకు ఆహ్వానం

ఏపీలోనూ మెట్రో కూత

ఇప్పటికే విశాఖలో మెట్రోకు టెండర్లకు ఆహ్వానం

తాజాగా విజయవాడలోనూ ఈపీసీ విధానంలో టెండర్లు

# పహల్గామ్ ఉగ్రవాదుల ఎన్ కౌంటర్!

జమ్మూకశ్మీ: జమ్మూకశ్మీర్ లోని దాచిగామ్ లో ఎన్ కౌంటర్ కొనసాగుతోంది. పహల్గామ్ లో దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కదలికలకు సంబంధించిన సమాచారంతో దాచిగామ్ లో భద్రతా బలగాలు సోదాలు చేపట్టగా ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు సమాచారం. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరుపుతున్నాయి. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించే లక్ష్యంతో 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు ఉన్నతాధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ లో భద్రతా బలగాలతో పాటు జమ్మూకశ్మీర్ పోలీసులు పాల్గొన్నారు.ఇప్పటి వరకు ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు హతమార్చినట్లు సమాచారం. ఈ ముగ్గురు ఉగ్రవాదులూ పహల్గామ్ లో దాడికి పాల్పడిన వారేనని తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై భద్రతా బలగాల నుంచి అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. ఓవైపు పార్లమెంట్ లో 'ఆపరేషన్ సిందూర్' పై చర్చ జరుగుతుండగా జమ్మూకశ్మీర్ లో ఎన్ కౌంటర్ జరగడం, అదికూడా పహల్గామ్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంతో ఆపరేషన్ చేపట్టడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న

# కాంగ్రెస్ నిర్ణయంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకుందని దుయ్యబట్టారు. నాడు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతుందని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన పోస్టు పెట్టారు. "నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్. ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం. పాలన గాలికి.. ప్రగతి కాటికి" అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఆపరేషన్ సిందూర్‌తో... భారత్ బలం తెలిసింది

చెన్నై(ప్యారిస్): ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బలం తెలిసిందని, ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడంలో మేక్ ఇన్ ఇండియా కీలక పాత్ర వహించిందని ప్రధాని మోదీ అన్నారు. మాల్దీవుల పర్యటన ముగించుకున్న ఆయన శనివారం రాత్రి తమిళనాడులోని తూత్తుకుడికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. తమిళుల సంప్రదాయ దుస్తులతో విచ్చేసిన మోదీకి రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి, కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, ఎల్.మురుగన్, రాష్ట్ర మంత్రి తంగం తెన్నరసు తదితరులు స్వాగతం పలికారు. రూ.450 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తూత్తుకుడి విమానాశ్రయంలో విస్తరించిన కొత్త టెర్మినల్‌ను మోదీ ప్రారంభించారు. రాష్ట్రంలో రూ.4,900 కోట్లతో పూర్తిచేసిన వివిధ రహదారులు, రైల్వే మార్గాలను ఆయన జాతికి అంకితం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బ్రిటన్, మాల్దీవుల పర్యటనల్లో చారిత్రక ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు చెప్పారు. ఆత్మవిశ్వాసంతో భారత్ అభివృద్ధి చెందుతోందన్నారు. తమిళనాడును అభివృద్ధి చేసే పని 2014లో ప్రారంభం అయిందని, ఈ 11 ఏళ్లలో రహదారులు, ఇంధనం, విమానాశ్రయాలు సహా పలు పథకాలను పూర్తి చేసినట్లు చెప్పారు. తూత్తుకుడి విమానాశ్రయం కొత్త టెర్మినల్ ద్వారా ఏడాదికి 20 లక్షల మంది రాకపోకలు సాగించొచ్చన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ.. దక్షిణ తమిళనాడు ముఖద్వారంగా తూత్తుకుడి మారుతుందని, వాణిజ్యం వృద్ధి చెందుతుందని, కొత్త విమానాశ్రయాల వల్ల లక్షల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు.

# తెలంగాణలో జోరుగా - స్విగ్గీ పాలిటిక్స్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. రాజకీయాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశ రాజకీయాల్లో చోటు చేసుకుంటోన్న మార్పులు, విపరీత ధోరణిపై ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ వంటి ప్రజాస్వామ్య దేశాలకు ఇలాంటి రాజకీయాలు ఏ మాత్రం మంచివి కావని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ఇక్ఫాయ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ ఎస్ జైపాల్ రెడ్డి డెమాక్రసీ అవార్డును ప్రముఖ రచయిత మోహన్ గురుస్వామికి అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. ధన ప్రభావం విపరీతంగా పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతున్నాయని అన్నారు. ధన ప్రభావం తగ్గి విలువలతో కూడిన సిద్ధాంతపరమైన రాజకీయాలు ఉండాలని చెప్పారు. సిద్ధాంతపరమైన రాజకీయాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెరమీదకొచ్చాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. యూనివర్సిటీల్లో సిద్ధాంతపరమైన విద్యార్థి రాజకీయాలు రావలసిన అవసరం ఉందని అన్నారు. జైపాల్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా, శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా... వివిధ హోదాల్లో ప్రాతినిధ్యం వహించి సుదీర్ఘంగా సిద్ధాంతపరమైన రాజకీయాలు చేశారని గుర్తు చేశారు. 1984లో పార్లమెంట్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి 35 ఏళ్లు వెనుదిరిగి చూడకుండా దేశ రాజకీయాల్లో రాణించారని, దీనికి కారణం.. విలువలు, సిద్ధాంతాలే కారణమని పేర్కొన్నారు. 1969 లో రాజకీయాల్లో అడుగుపెట్టి 50 సంవత్సరాల పాటు అంటే 2019 చివరి శ్వాస వరకు ప్రజల పక్షాన, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ నుంచి దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి బలమైన ముద్ర వేశారని, ఆయనకు రాజకీయ ప్రత్యర్థులే గానీ శత్రువులు ఎవరూ లేరని అన్నారు. సిద్ధాంతపరమైన రాజకీయాలే తప్ప వారు ఏనాడూ పదవులను ఆశించలేదని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి గొప్పగా రాణించిన పీవీ నరసింహారావు తర్వాత జైపాల్ రెడ్డి చట్ట సభల్లో ఈ ప్రాంతానికి గుర్తింపు తెచ్చారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటులో జైపాల్ రెడ్డి పాత్ర విస్మరించలేనిదని, ఆయన లేకపోతే తెలంగాణ వచ్చి ఉండేది కాదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన సమయస్ఫూర్తి, అనుభవంతో ఉభయ సభల్లో బిల్లును ఆమోదింప జేయడంలో అత్యంత కీలక పాత్ర పోషించారని, రాజ్యసభలో సవరణలు ప్రతిపాదించినప్పుడు గాని, కేంద్ర కేబినేట్‌లో గాని జైపాల్ రెడ్డి గారు చూపించిన చొరవ మరువలేనిదని చెప్పారు. సిద్ధాంతపరమైన రాజకీయాలను నమ్మేవారు, పాటించేవారు, సిద్ధాంతాల కోసమే పనిచేసే వాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని, ఇది దేశానికి, ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకరమని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. దేశం వేగంగా ప్రమాదం వైపు ప్రయాణిస్తోందని, ప్రజాస్వామిక విలువలు తగ్గి పొలిటికల్ మేనేజ్‌మెంట్లు, పొలిటికల్ మేనేజర్స్ ఎక్కువయ్యారని అన్నారు. కార్యకర్తలు పోయి వాలంటీర్స్ వచ్చారని, కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో ధన ప్రభావం తగ్గాల్సిన అవసరం ఉందని, వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన భిన్నాభిప్రాయాలు ఉండే రాజకీయాలు ప్రజాస్వామిక విలువలను కాపాడుతాయని అన్నారు.

## సింగపూర్ లో టువాస్ పోర్టును సందర్శించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను పరిశీలించారు. అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది... ఎన్ని విడతల్లో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నారనే అంశాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా రూ. 1.70 లక్షల కోట్ల వ్యయంతో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు పోర్టు అథారిటీ సీఈఓ విన్సెంట్ చెప్పారు. నాలుగు విడతలుగా పోర్టును నిర్మించాలని తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని విన్సెంట్ చెప్పారు. ఏపీలో ప్రతి 50 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఓ పోర్టు నిర్మించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటోంది. పోర్టుల నిర్మాణం మొదలుకుని ఆయా పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఏపీని లాజిస్టిక్ హబ్ గా తీర్చిదిద్దేందుకు టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంతవరకు ఉపకరిస్తాయన్న అంశంపై సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం అధ్యయనం నిర్వహించింది. పోర్టు ఆధారిత పరిశ్రమలు, కార్యకలాపాలు నిర్వహణ వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పోర్టు అథార్టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఏపీ పోర్టులను సింగపూర్ భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దే అవకాశాలపై సింగపూర్ అధికారులతో ముఖ్యమంత్రి బృందం సమాలోచనలు జరిపింది. రియల్ టైమ్ కార్గో ట్రాకింగ్, గ్రీన్ పోర్టు డెవలప్మెంట్, పోర్టుల్లో అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు సమగ్రమైన ప్రణాళికలు వంటి విషయాల్లో సింగపూర్ అనుసరిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఏపీలోని పోర్టుల ఆధునీకరణలో సింగపూర్ మోడల్ ను అనుసరించే అంశాన్ని కూడా సీఎం, మంత్రుల బృందం అధ్యయనం చేసింది. దీంట్లో భాగంగా సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యం, టెక్నాలజీ ట్రాన్సఫర్, జాయింట్ వెంచర్ల ఏర్పాటు వంటి విషయాలపై పోర్టు ఆఫ్ సింగపూర్ అథారిటీ అధికారులతో సీఎం బృందం చర్చించింది. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు టువాస్ పోర్టును సందర్శించారు.

# గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి



అమరావతి: గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని సీఎం కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్ లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు.

గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగాల్లో కలిసి పని చేసేందుకు సింగపూర్ ఆసక్తి

ఏపీలో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ సీఎంకు తెలిపారు. ఈ రంగంలో సింగపూర్- ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి సీఎం చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### వేగవంతమైన ట్రాన్స్ ఫర్మేషన్ కోసం

# సింగపూర్ తో కలిసి పనిచేస్తాం



అమరావతి: వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సాంకేతిక యుగంలో సంప్రదాయ విద్యా విధానం సరిపోదని, నాలుగో పారిశ్రామిక విప్లవం కేవలం సాంకేతిక నైపుణ్యాలను మాత్రమే కాకుండా, సంక్లిష్ట సమస్యలను పరిష్కరించగల సామర్థ్యాలను కూడా కోరుకుంటుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. సింగపూర్ లో 'నైపుణ్యాల నుంచి సామర్థ్యాలకు శ్రామికశక్తి పరివర్తనను వేగవంతం చేయడం' అనే అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, డైనమిక్ వాతావరణంలో సవాళ్లను స్వీకరించే, నూతనన అంశాలను ఆవిష్కరించే, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం యువతకు అవసరమని ఉద్ఘాటించారు.

ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణలకు కేంద్రంగా, శ్రామిక శక్తి పరివర్తనలో అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ తెలిపారు. యువతను కేవలం ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలతో సిద్ధం చేస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ సాంకేతిక మార్పులకు అనుగుణంగా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నామని, సంప్రదాయ విద్యా విధానానికి స్వస్తి పలకాలని, పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరిశోధన, ఆవిష్కరణలు, విద్యార్థి మార్పిడి కార్యక్రమాలు, వ్యవస్థాపకతపై సింగపూర్ విశ్వవిద్యాలయాలతో కలిసి పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు.

సింగపూర్ నుంచి పాఠాలు: నిరంతర అభ్యాసం మరియు నైపుణ్య విశ్వవిద్యాలయాలు

నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడం, శ్రామిక శక్తి అభివృద్ధి, ముఖ్యంగా జీవితకాల అభ్యాస రంగంలో సింగపూర్ ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉందని లోకేశ్ ప్రశంసించారు. నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీ (%చీఖ%), సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్సెస్ (%ాఖూూ%) వంటి సంస్థలు నిరంతర విద్య, నైపుణ్యాల పెంపుదలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలను ప్రారంభించాయని ఆయన గుర్తు చేశారు. %చీఖ%లో అసోసియేట్ ప్రొఫెసర్ సియా సీవ్ కీన్, %ాఖూూ%లో డాక్టర్ యాప్ మీన్ షెంగ్ అభివృద్ధి చేసిన నమూనాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్‌లో జీవితకాల అభ్యాసంపై దృష్టి సారించే నైపుణ్య విశ్వవిద్యాలయాలను స్థాపించే ప్రక్రియను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.

పరిశ్రమ-విద్యా సంస్థల సహకారం: నైపుణ్య అంతరాన్ని తగ్గించడం

సింగపూర్ విద్యా వ్యవస్థ బలాల్లో పరిశ్రమ-విద్యా రంగ సహకారం ముఖ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు. సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ , సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్‌వంటి సంస్థలు పరిశ్రమ అవసరాలను తమ పాఠ్యాంశాల్లో విజయవంతంగా చేర్చాయని, విద్యార్థులు విద్యాపరంగా నైపుణ్యం కలిగి ఉండటమే కాకుండా పరిశ్రమలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాయని ఆయన వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు సంయుక్తంగా పాఠ్యాంశాలు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధన ప్రాజెక్టులను రూపొందించేలా ఇండస్ట్రీ-విద్యారంగ కన్సార్టియం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. విద్యారంగం, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే నమూనాలను అభివృద్ధి చేయడానికి %ావీఖ, ాఖుణ%లతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

నైపుణ్యాభివృద్ధి మిషన్ మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాలు

సింగపూర్‌లోని స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిందని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఉద్భవిస్తున్న సాంకేతికతలు వంటి రంగాలలో యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి మిషన్‌ను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. తమ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి స్కిల్స్‌ఎస్‌జి వెంచర్స్ సహకారాన్ని కోరుతున్నామని లోకేశ్ ప్రకటించారు.

ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ రిజిస్ట్రార్ ఆర్. రాజారామ్, నన్యాంగ్ టెక్నాలజీ యూనివర్సిటీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సియా స్యూ, సింగపూర్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రదీప్ రెడ్డి, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ డిజైన్ చైర్ ప్రొఫెసర్ రాజేష్ ఎలర మోహన్, సింగపూర్ యూనివర్సిటీ ఆఫ్ సోషల్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్ యాప్ మీన్ షెంగ్, స్కిల్ ఎస్‌ఎస్ జి వెంచర్స్ బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్లు చెన్, హంగ్ సియాంగ్ పాల్గొన్నారు.

## మీ అపార్ట్‌మెంట్ మెయింటెనెన్స్‌పై జీఎస్టీ వర్తిస్తుందా..?

ఢిల్లీ: దేశవ్యాప్తంగా అపార్ట్‌మెంట్లలో నివసించే లక్షలాది మందికి, వాటి సంక్షేమ సంఘాలకు జీఎస్టీ విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి స్పష్టత ఇచ్చింది. అపార్ట్‌మెంట్ నిర్వహణ (మెయింటెనెన్స్) ఛార్జీలపై జీఎస్టీ విధింపునకు సంబంధించిన గందరగోళానికి తెరదించుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం నాడు లోక్‌సభలో కీలక వివరాలు వెల్లడించారు. నెలవారీ మెయింటెనెన్స్ ఛార్జీ ప్రతి సభ్యుడికి రూ.7,500 దాటినప్పుడు మాత్రమే జీఎస్టీ వర్తిస్తుందని ఆమె తేల్చిచెప్పారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, జీఎస్టీ నిబంధనలను మంత్రి వివరించారు. ఏ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అయినా రెండు పరిధులు దాటినప్పుడే జీఎస్టీ పరిధిలోకి వస్తుందని తెలిపారు. మొదటిది, అసోసియేషన్ వార్షిక టర్నోవర్ రూ.20 లక్షలు దాటాలి (ప్రత్యేక కేటగిరీ రాష్ట్రాల్లో ఇది రూ.10 లక్షలు). రెండవది, సభ్యుల నుంచి వసూలు చేసే నెలవారీ నిర్వహణ ఛార్జీ రూ.7,500 కంటే ఎక్కువగా ఉండాలి. ఈ రెండు నిబంధనలు వర్తించినప్పుడే ఆ అసోసియేషన్ 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ జీఎస్టీ భారం ఫ్లాట్లలో నివసించే వారిపై నేరుగా పడదని మంత్రి హామీ ఇచ్చారు. జీఎస్టీని చెల్లించాల్సిన బాధ్యత పూర్తిగా అపార్ట్‌మెంట్ అసోసియేషన్లదేనని, ఎందుకంటే అవే సేవలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. "నివాసితులు చెల్లించే నెలవారీ మెయింటెనెన్స్ ఎంత ఉన్నప్పటికీ, వారిపై జీఎస్టీకి సంబంధించి ఎలాంటి నిబంధనలు లేవు" అని ఆమె తన సమాధానంలో పేర్కొన్నారు. గతంలో ఈ మినహాయింపు పరిమితి రూ.5,000గా ఉండేదని, 2018 జనవరి 18న జరిగిన 25వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సిఫార్సుల మేరకు దానిని రూ.7,500కు పెంచినట్లు మంత్రి గుర్తుచేశారు. ఒకవేళ బకాయిపడ్డ పన్నును నిర్ణీత గడువులోగా చెల్లిస్తే, జరిమానా లేకుండా లేదా తక్కువ జరిమానాతో చెల్లించే వెసులుబాటు కూడా కల్పించినట్లు తెలిపారు. జీఎస్టీపై అవగాహన కల్పించేందుకు వర్క్‌షాప్‌లు, ఫెసిలిటేషన్ సెంటర్ల ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జీఎస్టీ స్టేటస్ కోసం అసోసియేషన్లు తమ నివాసితుల నుంచి ఎలాంటి అధికారిక లేఖలు తీసుకోవాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.

### రూ. కోటి పరిహారం ఇస్తానని

## రేవంత్ రెడ్డి చెప్పారు కానీ.. హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్: సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి పరిహారం అందేలా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిహారం అందలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పరిహారం ఎప్పుడు ఇస్తారని వారు నిలదీస్తున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. కొన్ని కుటుంబాలకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతులు, క్షతగాత్రుల వివరాలను ఇంకా ప్రకటించలేదని విమర్శించారు. ఎంతమందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని డిమాండ్ చేశారు.

### ఫిడే వరల్డ్ కప్ లో చరిత్ర సృష్టించిన

## దివ్య దేశ్ ముఖ్... ఫైనల్లో హంపికి నిరాశ

ఢిల్లీ: జార్జియాలో జరిగిన ఫిడే చెస్ వరల్డ్ కప్ లో తెలుగుతేజం కోనేరు హంపికి నిరాశ ఎదురైంది. కోనేరు హంపి, దివ్య దేశ్ ముఖ్ మధ్య జరిగిన ఫైనల్లో తొలి రెండు గేములు డ్రాగా ముగియడంతో, విజేతను నిర్ణయించేందుకు టైబ్రేకర్ నిర్వహించారు. టైబ్రేకర్ పోరులో హంపి ఓటమిపాలైంది. మహారాష్ట్రకు చెందిన 19 ఏళ్ల అమ్మాయి దివ్య దేశ్ ముఖ్ విజేతగా నిలిచింది. తద్వారా, ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ లో విజేతగా నిలిచిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకు ఇంటర్నేషనల్ మాస్టర్ గా ఉన్న దివ్య ఈ విజయంతో గ్రాండ్ మాస్టర్ హోదా పొందింది. నేటి టైబ్రేకర్ పోరులో 75వ ఎత్తు అనంతరం కోనేరు హంపి ఓటమిని అంగీకరించింది.

### ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్నచిన్న

## విషయాలు పట్టించుకోకూడదు: రాజ్ నాథ్ సింగ్

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్ ను కాళ్లబేరానికి తీసుకువచ్చిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. మే 7న చేపట్టిన ఈ ఆపరేషన్ లో భారత్ తిరుగులేని విజయం సాధించిందని, ఇంత భారీ ఆపరేషన్ చేపట్టినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదని అన్నారు. భారత సైన్యం ఘనతలను విపక్షాలు తక్కువ చేసి మాట్లాడడం సరికాదని హితవు పలికారు. ఉధంపూర్, భుజ్ సైనిక స్థావరాలకు వెళ్లి తాను ప్రత్యక్షంగా చూశానని, కానీ విపక్షాలు మన సైనిక సత్తాను ప్రశ్నిస్తుండడం బాధాకరమని రాజ్ నాథ్ పేర్కొన్నారు.

రాజ్ నాథ్ వ్యాఖ్యల ముఖ్యాంశాలు

ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంది. పాక్ లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆపరేషన్ నిర్వహించాం.

పీఓకే, పాక్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. 7 ఉగ్రవాద స్థావరాలు పూర్తిగా నేలమట్టం అయ్యాయి.

ఆపరేషన్ సిందూర్ కేవలం 22 నిమిషాల్లోనే ముగిసింది. కానీ ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్ సైన్యం మనపై ప్రతీకార దాడులకు దిగింది. దాంతో మన సైనికులు మిసైళ్లతో విరుచుకుపడ్డారు. పాక్ అస్త్రాలను మన రక్షణ వ్యవస్థలు సమర్థంగా అడ్డుకుని, తిప్పికొట్టాయి. మన దాడుల్లో పాక్ గడ్డపై ఓ మిస్సైల్ లాంచింగ్ స్టేషన్ ధ్వంసమైంది.మన వాయుసేన పరాక్రమంతో పాక్ వణికిపోయింది. త్రివిధ దళాలు సమన్వయంతో సాగించిన దాడులకు పాక్ వద్ద సమాధానం లేకపోయింది. దాంతో కాళ్లబేరానికి వచ్చింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ సైనికాధికారులు పాల్గొన్నారు. అదీ పాక్ చరిత్ర. ఉగ్రవాదాన్ని పాక్ పెంచి పోషిస్తోందనడానికి అదే బలమైన నిదర్శనం. 1999లో శాంతిని కోరుతూ అటల్ బిహారీ వాజ్ పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. కానీ ఆనాడు వాజ్ పేయి కఠిన నిర్ణయం తీసుకుని ఉంటే పాకిస్థాన్ ఆ మర్నాటి సూర్యోదయం చూసేది కాదు.

## ఏపీలో సోలార్ సెల్ యూనిట్ ఏర్పాటు చేయండి


అమరావతి: సీఎం చంద్రబాబుతో పాటు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ కూడా సింగపూర్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా ఈ రోజు ఎవర్‌వోల్ట్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ సైమన్ టాన్ తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పలు కీలక ప్రతిపాదనలు చేశారు. "2029 నాటికి ఏపీలో 160 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం కలిగి ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2024ను ప్రకటించాం. రెన్యూ, సుజలాన్ వంటి బడా సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. ఏపీలో పెద్దఎత్తున సోలార్ సెల్, మాడ్యూల్, బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం" అని తెలిపారు. ఏపీలో అధునాతన సౌరశక్తి నిల్వ ఆవిష్కరణల కోసం ఎవర్ వోల్ట్ రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలోని ఐటీఐలలో రెన్యువబుల్ ఎనర్జీ స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ కు సహకారం అందించాలని మంత్రి లోకేశ్ కోరారు. దీనిపై ఎవర్ వోల్ట్ ఛైర్మన్ సైమన్ టాన్ స్పందిస్తూ... ఏపీ ఎంపికచేసిన ఒక ఐటీఐలో రెన్యువబుల్ ఎనర్జీపై ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ ఇస్తామని తెలిపారు. బెంగుళూరు ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న ఎవర్ వోల్ట్ గ్రీన్ ఎనర్జీ సంస్థ... సోలార్ సెల్స్, మాడ్యూల్స్, రూఫ్ టాప్ సొల్యూషన్స్, ఎనర్జీ స్టోరేజి ఉత్పత్తుల్లో ప్రత్యేకతను కలిగి ఉందని చెప్పారు. ఈ ఏడాది మార్చినాటికి 1 గిగావాట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించిన తమ సంస్థ... 2026 నాటికి 3 గిగావాట్ల చేరుకునే లక్ష్యంతో పనిచేస్తోందని చెప్పారు. తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో మాట్లాడి, ఏపీలో యూనిట్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తామని సైమన్ టాన్ చెప్పారు.

## విజయవాడ మెట్రోకు టెండర్లకు ఆహ్వానం

అమరావతి: ఇక ఏపీలోనూ మెట్రో రైలు కూత వినిపించనుంది. విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో మెట్రో రైలు వ్యవస్థల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే విశాఖ మెట్రోకు టెండర్లు పిలవగా... తాజాగా, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం టెండర్లు ఆహ్వానించారు. ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఈ మేరకు ఈపీసీ విధానంలో టెండర్లకు ఆహ్వానం పలికింది. ఇందులో భాగంగా 32 మెట్రో స్టేషన్లు, ఒక అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్ నిర్మించనున్నారు. విజయవాడ మెట్రో తొలి దశలో రెండు కారిడార్ల నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-1లో భాగంగా నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం బస్టాండ్ వరకు పనులు చేపడతారు. కారిడార్-1లో 4.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టనున్నారు. కారిడార్-2లో బస్ స్టేషన్ నుంచి పెనమలూరు వరకు నిర్మాణం చేపడతారు. తొలి దశలో భాగంగా మొత్తం 38.4 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం జరగనుంది.

### ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా

## ఆయుధాలు సత్తా చాటాయి: ప్రధాని మోదీ



ఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో మేడిన్ ఇండియా ఆయుధాలు సత్తా చాటాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. తమిళనాడులోని తుత్తుకుడిలో నిన్న పలు ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా జరిగిన సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఇప్పుడు భారత ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'మిషన్ మాన్యుఫ్యాక్చరింగ్'పై గట్టి దృష్టి పెట్టిందని అన్నారు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్'లో మేక్ ఇన్ ఇండియా శక్తిని ప్రజలు ప్రత్యక్షంగా చూశారని ఆయన అన్నారు. భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంలో కీలక పాత్ర పోషించాయని వివరించారు. ఇప్పటికీ భారత్‌లో తయారైన ఆయుధాలు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే నాయకులను రాత్రంతా నిద్రపోనివ్వకుండా చేస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాము
# సిపిఐ ఎంఎల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 29 (శుభోదయం న్యూస్) : సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 49వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఆయన చిత్రపటానికి ఓపిడిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు, రాయలసీమ విద్యావంతుల వేదిక కార్యదర్శి వెంకటేష్ పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. తర్వాత రెండు నిమిషాలు మౌనం పాటించి వివిధ ప్రజా సంఘాల నాయకులు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి వ్యవహరించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ , ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకప్ప మాట్లాడుతూ కా " తరిమెల నాగిరెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించిన తాడిత పీడిత కులాల కోసం పోరాడిన గొప్ప విప్లవ యోధుడు. ఆయన బెనారస్ విశ్వవిద్యాలయంలో స్టూడెంట్ యూనియన్ అధ్యక్షుడిగా ఉంటూ అనేక పోరాటాలు చేస్తూ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరించినారు . ఆయన మూడుసార్లు ఎమ్మెల్యేగా ఒక సారీ పార్లమెంటు సభ్యునిగా కొనసాగినారు. కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో జరిగిన నక్సల్ బరి సాయిధ రైతాంగ ఉద్యమం ఎంతో ఆకర్షించడంతో 1969 లో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి విప్లవ ఉద్యమ నిర్మాణంలో పాల్గొన్నారు. ఆయన నాయకత్వంలో గార్లదిన్నె ప్రాంతంలో 3000 ఎకరాలను భూమిలేని నిరుపేదలకు పంచడం జరిగినది. ఆయన మీద హైదరాబాద్ కుట్ర కేసును ప్రభుత్వం బనాయించడంతో ఈ కేసు విషయం మీద కోర్టులో తన వాణిని వినిపిస్తూ విప్లవకారుల వైఖరిని, చర్యలను సమర్థించుకుంటూ 700 పేజీల నివేదికను తయారుచేసి కోర్టులో వినిపించడం జరిగినది అదే నేడు తాకట్టులో భారతదేశం పుస్తకం ప్రసిద్ధి చెందినది . ఆయన విప్లవ ఉద్యమ నిర్మాణంలో ఉంటూనే జులై 28వ తారీఖున మరణించడం జరిగినది.భారత విప్లవ ఉద్యమం మీద ఆపరేషన్ కగార్ పేరుతో నరేంద్ర మోడీ పాసిస్ట్ ప్రభుత్వం అమానుషంగా దుర్మార్గంగా చత్తీస్గడ్ దండకారణ్యం ప్రాంతంలో ఆదివాసులను, మావోయిస్టులను హత్యలు చేస్తూ ప్రతిరోజు రక్తపు ఏరులను పారించడం జరుగుతున్నది. దండకారణ్యం ప్రాంతంలో ఉన్న విలువైన వివిధ ఖనిజ సంపదను ఆదానీ, అంబానీ కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి అణిచివేత చర్యలకు పాల్పడడం జరుగుతున్నది. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల కనుసన్నల్లో పనిచేస్తూ ఉండడంతో ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం ఏర్పడినది. లౌకికవాదాన్ని దెబ్బతిస్తూ మత ఘర్షణలను సృష్టిస్తున్నది. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, కార్మికుల హక్కులు, సౌకర్యాల మీద ఉక్కు పాదాన్ని మోపి కార్పొరేట్ కంపెనీల కోసం నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరుగుతున్నది. దీనితో కార్మిక చట్టాలు నిర్వీరం అవుతున్నాయి. రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి ఆదాని కంపెనీకి కూటమి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను దోచిపెడుతున్నది. మోడీ, చంద్రబాబు ప్రభుత్వం కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, విద్యార్థులు, యువకులు, మహిళలు వీరందరూ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ద్వారానేఅడ్డుకోగలుగుతామని పిలుపునివ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు అనంతపురం నగర అధ్యక్షులు దావీద్, నాగరత్నమ్మ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రామాంజనేయులు, హనుమంతు మాట్లాడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, భాష, విశ్వనాధ్, రామ్ రెడ్డి, సురేంద్ర, వీరేంద్ర, బాలు, గోపి తదితరులు పాల్గొన్నారు .



## ఎస్సీ బాలికల సంక్షేమవసతి గృహాన్ని సందర్శించిన....
### వైయస్సార్సిపి విద్యార్థి సంఘం నాయకులు



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జూలై 29 (శుభోదయం న్యూస్) : ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయని విద్యార్థినీ విద్యార్థుల లఘు ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలు కూడా ఇవ్వడం లేదని వైఎస్ఆర్సిపి విద్యార్థి సంఘం నాయకులు వంశీ యాదవ్ నారప్పలు ఆరోపించారు సోమవారం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని వారి సందర్శించారు ఈ సందర్భంగా వసతి గృహంలో భోజన సదుపాయాలను గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు వైయస్సార్ విద్యార్థి ఆధ్వర్యంలో ఈనెల 28 29 30 31 తేదీల్లో హాస్టల్ బాటాని కార్యక్రమం స్వీకారం చుట్టామన్నారు.

## మానవత్వాన్ని చాటిన
## ఎస్ బి వి ఆర్ ట్రస్ట్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం..



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేల్ పట్టణంలో నిన్నటి రోజు సిద్ధవటం రోడ్డు సుమిత్రానగర్ లో ఓ చిన్నారి కుక్క కాటుకు గురై మెరుగైన వైద్యం కోసం కడపకు వెళ్లారు, అయితే వారి ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో కొంత పలువురిని సహాయం కోరారు, విషయం తెలుసుకున్న ఎస్ బి వి ఆర్ ట్రస్ట్, బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి తక్షణమే పదివేలు రూపాయలు మెరుగైన వైద్యం కోసం ఫోన్ పే ద్వారా వారికి అందజేశారు, రితేస్ అన్నగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు...

## సిపిఐ జిల్లా సమితి
## సభ్యురాలుగా కామ్రేడ్ బొంత విజయమ్మ...



బద్వేల్ నియోజక వర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): జూలై 23వ తేదీన బద్వేలులో జరిగిన కడప జిల్లా సిపిఐ మహాసభలు లో జిల్లా సమితి సభ్యురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి కామ్రేడ్ విజయ ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నాడు ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తను పై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని మహిళా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడతానని ఎక్కడ మహిళలపై అఘాయిత్యాలో జరిగిన ముందుండి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని ఆమె పేర్కొన్నారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్యకు,జిల్లా కార్యదర్శి గాలి చంద్రకు, జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరశేఖర్ కు, బద్వేల్ పట్టణ కార్యదర్శి బాల ఓబయ్య కు, జిల్లా కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బద్వేల్ పట్టణ ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ




బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేల్ పట్టణం లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం ఎస్ఎఫ్ఐ బద్వేల్ పట్టణంలో సమావేశంలో నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన 6400 కోట్ల రూపాయల రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 77 ను రద్దు చేసి ప్రైవేట్ ఏయిడెడ్ విద్యాసంస్థల పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించే విధంగా జీవోను రద్దు చేయాలి విద్యార్థులకు ఉన్నత విద్యను అవకాశాలు పెంచాలని. అదేవిధంగా డిగ్రీ హానర్స్ విధానాన్ని రద్దు చేయాలి విద్యార్థులకు కోర్స్ ఎంపిక చేసే హక్కులను కాలరాస్తుందని పరీక్షా విధానం అంతా గందరగోళం ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న సంక్షేమ హాస్టళ్లు రోజురోజుకు దిగజారుతుంది.సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చదువు పేరుతో ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్డగోళంగా వేల,లక్షల రూపాయలు దోచుకుంటున్నాయని వారన్నారు. తల్లికి వందనం ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అమలు చేయాలని వారు అన్నారు. అలాగే కొన్ని సంక్షేమ వసతి గృహాలు సొంత భవనాలు ఉన్న కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. చాలావరకు అద్దె భవనాల్లో హాస్టల్లో ఉంటున్నారని వారికి ఎలాంటి ప్రభుత్వం మోసం చేస్తుందని వారన్నారు. ఈ విధంగా ఉంటే విద్యార్థులు విద్యకు దూరమవుతారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని చెప్పి వారు అన్నారు. అనంతరం బద్వేల్ పట్టణ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా శ్రీనివాసులు, సుశాంత్ ని, పట్టణ ఉపాధ్యక్షులుగా సుబ్బారెడ్డి, వెంకట సుబ్బయ్య, పవన్, చరణ్ సహాయ కార్యదర్శులుగా రామ కృష్ణ, సూర్య, గోవర్ధన్, సురేష్ పట్టణ కమిటీ సభ్యులుగా వేణు, నాగరాజు, బాల కృష్ణ, చరణ్ తేజ మొత్తం 14 మంది సభ్యులతో నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగిందని. వారన్నారు. ఈ విధంగా శ్రీనివాసులు, సుశాంత్ మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి నూతన నగర అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## భవన నిర్మాణ కార్మిక
## సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధించాలి



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్) : భవన కార్మిక సంక్షేమ సంఘం డిమాండ్. భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని కోరుతూ చింతలపూడి తాసిల్దార్ గారికి వినతిపత్రం సమర్పించిన బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేపలి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సంక్షేమ బోర్డు లో ఉన్న వేలాది రూపాయలను ఇతర పథకాలకు ఉపయోగిస్తున్నారు తప్ప కార్మికులకు ఉపయోగించడం లేదని సంక్షేమ బోర్డు లో ఉన్న డబ్బులను కార్మికుల శ్రేయస్ కొరకు ఉపయోగించడం కోసం సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వినతిపత్రం సమర్పించిన వారిలో జూపుడు వసంత ఎస్కే సుభాని చుండ్రు కృష్ణ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు ఉన్నారు.

## కామవరపుకోట వన సంరక్షణ సమితిని పునరుద్దించాలి




జంగారెడ్డిగూడెం- డివిజన్ ఇంచార్జ్- జూలై 29(శుభోదయం న్యూస్): కామవరపుకోట మండలం కామవరపుకోట కొండగూడెం వన సంరక్షణ సమితి ని పునరుద్ధరించాలని మరియు కొండగూడెం అడవి బంజరులో పేదలు పెంచిన మొక్కలను ఫారెస్ట్ గార్డు నరకడాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో నాయకులు జిల్లా అటవీ శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం కామవరపుకోట మండల నాయకులు గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కామవరపుకోట పేద ప్రజలు గత 20 సంవత్సరాలుగా కొండ గూడెం అడవి బంజరులో వన సంరక్షణ సమితి ద్వారా మొక్కలుశ నాటారని జిల్లా అటవీ శాఖ అధికారికి వారు వివరించారు. అల్లం చర్ల రాజుపాలెం బీట్, కంఫర్ట్ 225 లో అటవీ బంజరును కామవరపుకోట కు చెందిన వివిధ కులాల పేద ప్రజలు తుప్పల నరికి మొక్కలు నాటి పెంచుతున్నారని వారు తెలిపారు. ఫారెస్ట్ గార్డ్ ఎక్కడ వి.ఎస్ ఎస్ లేదని, పేద ప్రజలు పెంచిన మొక్కలను నిర్దాక్షిణ్యంగా నరుకుతున్నారని వారు డిఎఫ్ఓకు తెలిపారు. తక్షణమే పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు తీసుకోవాలని, ఫారెస్ట్ శాఖ రికార్డులలో కొండ గూడెం వి ఎస్ ఎస్ ఉంటే దానిని పునరుద్ధరించాలని, రికార్డులలో వి ఎస్ ఎస్ లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ను ఏర్పాటు చేయాలని డిఎఫ్ఓకు వారు విజ్ఞప్తి చేశారు. డీఎఫ్ఓ సతీష్ స్పందిస్తూ ప్రస్తుతం పెరిగిన మొక్కలను నరకకుండా చర్యలు చేపడతామని, వీఎస్ఎస్ ఉంటే దాన్ని సక్రమంగా పనిచేసేలాగా చేస్తామని, వి ఎస్ ఎస్ రికార్డులలో లేకపోతే కొత్త వి ఎస్ ఎస్ ఏర్పాటుకు ఫారెస్ట్ అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా అటవీ శాఖ అధికారిని కలిసిన వారిలో నాయకులతోపాటు బందెల ఏసు పాదం, నల్లపోతుల వెంకటేశ్వరరావు, పరసా శ్రీను, బి అబ్రహం, సిహెచ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దుచేయాలని
## కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ..



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్) : స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దుచేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.. స్థానిక చింతలపూడిలో స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.రాష్ట్రవ్యాప్త పిలుపులోభాగంగా ఈరోజు చింతలపూడి పాత బస్టాండ్ నందు సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ పి పాండురంగారావు సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు మాట్లాడుతూ విద్యుత్ బారాలను ప్రజలపై మోపుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు విధానానికి వ్యతిరేకంగా ఆగస్టు 5వ తేదీ విద్యుత్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు దీనికి వ్యతిరేకంగా ప్రజలను సమాయత్తం చేయడం కోసం సంతకాల సేకరణ చేపట్టామని దాన్లో భాగంగా ఈరోజు చింతలపూడి పాత బస్టాండ్ నందు ప్రారంభించిన సంతకాల సేకరణ నాలుగు రోజులు పాటు జరుగుతుందని ప్రజలంతా సమయతమై ఆగస్టు 5వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో లోక్ సత్తా నాయకులు సర్వేశ్రావు సిపిఎం నాయకులు ఆర్ వి సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి సత్యనారాయణ పి జోషి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య కౌలు రైతు సంఘం జిల్లాకార్యదర్శి దంతా కృష్ణ రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్కే కాలేషా తాడిగడప మాణిక్యాలరావు సిపిఐ నాయకులు మార్తా లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవులు, శ్రమజీవులు, ఉన్నంతవరకు
## కమ్యూనిస్టు పార్టీ సజీవంగానే ఉంటుంది
### సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య



జంగారెడ్డిగూడెం డివిజన్ ఇన్ ఛార్జ్( శుభోదయం న్యూస్): సోమవారం జంగారెడ్డిగూడెం మండలం పేరంపేట గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 25 కుటుంబాల వారు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చేరారు. గెడ్డం శివాజీ, కాట్రు మధు, కలపాల వెంకట్రావు నాయకత్వంలో 25 కుటుంబాలు వారు మండలంలో ముఖ్యంగా పేరంపేటలో సిపిఐ నేతృత్వంలో జరుగుతున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులై సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కలపాల శ్రీరాములు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి ఎం కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందయని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ దున్నేవాడికే భూమి కావాలని, విద్య, వైద్యం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరుతూ పోరాడుతుందని తెలిపారు. పేరంపేట గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి అవసరం అయితే పోరాడైన సాధిస్తాదని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి పార్టీ యొక్క నియమ నిబంధనలను ఆయన వివరించారు. సిపిఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఏర్పడిన సిపిఐ భారతదేశంలో భూసంస్కరణల చట్టం తీసుకొని రావటంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. భూసంస్కరణల చట్టం కారణంగా లక్షలాది ఎకరాల మిగులు భూములను దేశంలో పేద ప్రజలకు దక్కించడంలో సిపిఐ పాత్ర మరువలేనిదని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయడం ద్వారా అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూములేని నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతుందని ఆయన తెలిపారు. సిపిఐ శత వార్షికోత్సవాలు జరుగుతున్న సందర్భంలో సిపిఐ లో చేరిన వారందరికీ సిపిఐ జిల్లా సమితి ధన్యవాదాలు తెలుపుతుందని ఆయన అన్నారు. సమావేశంలో సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జెవి రమణ రాజు మండలంలో సిపిఐ నిర్వహిస్తున్న భూ పోరాటాలను ఆయన వివరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై విద్యుత్ బారాలు వెయ్యమని చెప్పి ట్రూ ఆఫ్ ఛార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీలు తదితర ఆరు రకాల భారాలు ప్రజలపై వేసి ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 విద్యుత్ సంస్కరణల బిల్లులో భాగంగా రాష్ట్ర ప్రజలపై మరింత విద్యుత్ బారాలు పడే విధంగా స్మార్ట్ మీటర్ లను బిగించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలందరూ కూడా తీపి కొట్టాలని ఆయన కోరారు.బి కే యం యు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు సిపిఐ నాయకులు చిలపరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.పేరం పేట గ్రామ సిపిఐ నూతన శాఖకు గెడ్డం శివాజీ కార్యదర్శిగా కాట్రు మధు సహాయ కార్యదర్శిగా, మరో ఐదుగురు కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

## అర్జీలు పరిష్కారం వేగవంతం చేయాలి
## జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి



జంగారెడ్డిగూడెం డివిజన్ ఇన్ఛార్జ్ ( శుభోదయం న్యూస్)సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పి జి ఆర్ ఎస్) లో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన వారిలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు భానుప్రతాప్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎమ్. ముక్కంటి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె భాస్కర్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగంగా పరిష్కరించినపుడే ప్రభుత్వ అధికారులపై ప్రజలకు విశ్వాసం కలుగుతుందని దానితోపాటు వారి మన్ననలు పొందవచ్చన్నారు. పోలీస్ శాఖకు సంబంధించి అందిన అర్జీలను చట్టపరిధిలో తగు న్యాయం చేయాలన్నారు. అందిన అర్జీలలో కొన్ని క లి ది ం డి మండలం కోరుకొల్లు గ్రామానికి చెందిన చలమలశెట్టి గోపిమనోహర్ అర్జీనిస్తూ కోరుకొల్లు సహకార సంఘం నుంచి పిఎఫ్ కాంట్రిబ్యూషన్ ఇప్పించాలని కోరారు. టి. నర్సాపురం మండలం తెడ్లంకు చెందిన దండు వెంకటరామకృష్ణంరాజు అర్జీనిస్తూ తమ భూమిని సబ్ డివిజనల్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం కె.జగ్గవరం కు చెందిన ఘంటా సత్యనారాయణ అర్జీనిస్తూ తమ వ్యవసాయభూమి రికార్డు ప్రకారం సర్వేచేయించి హద్దులు నిర్ణయించాలని కోరారు. కలిదిండికి చెందిన చావలి లక్ష్మి అర్జీనిస్తూ తన భర్త మరణించినందున తన పోషణ నిమిత్తం వింతంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. పెదవేగి మండలం కూచింపూడి , రామశింగవరం గ్రామానికి చెందిన గారపాటి మరియన్న అర్జీనిస్తూ పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరారు. నూజివీడు మండలం మోకసనరసన్నపాలెం గ్రామానికి చెందిన గుండపునేని వెంకటరత్నం అర్జీనిస్తూ తమ సరిహద్దుపొలం వ్యక్తి తమ భూమిని ఆక్రమించుకున్నాడని, మాకు చెందవలసిన భూమిని ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టి. నర్సాపురం మండలం మధ్యాహ్నపువారి గూడెం గ్రామానికి చెందిన గొల్లపల్లి నాగమణి అర్జీనిస్తూ తనకు బైపాస్ సర్జరీ జరిగిందని, డయాలసిస్ కూడా చేయించుకుంటున్నానని ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున దృష్ట్యా పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ



నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, జూలై 28(శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఎంపీడీవో రఘునాథ గుప్తా సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయుల హాజరు పట్టికలతో పాటు వివిధ రికార్డులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని వంటగదలను,పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. శుభ్రత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని తెలిపారు.వంటకు ఉపయోగించే నీరు నిల్వ ఉండే నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలన్నారు.పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష శ్రీ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మృతులకుటంబంను ఓదార్చిన పి ఆర్ కె పౌండేషన్ అదినేత



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : కృష్ణా జిల్లా గన్నవరం పొన్నం గట్టు చెరువు లో పడి ఇద్దరు యువకులు చైతన్య కుమార్ నక్కా సతీష్ కుమార్ లు మృతి చెందిన్నారు ఈ కుటంబాన్ని పరామర్శించి ఓదార్చి వారికి చైర్మన్ పారా రామకృష్ణ నిత్యావసర వస్తువులు పంపిణి చేసినారు వీరిలో గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరావు లు పాల్గొన్నారు కుటంబానికి అండగా ఉంటామని భరోసా ఇచినారు.

# రెడ్‌క్రాస్‌లో అక్రమాలపై లైఫ్ మెంబర్ ఫిర్యాదు




విజయవాడ (శుభోదయం న్యూస్) : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖలో జరిగిన అనేక అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఇంచార్జి కలెక్టర్ గీతాంజలి శర్మకు గుడివాడ వాస్తవ్యులు మరియు రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్ కొండిశెట్టి సురేష్ బాబు సోమవారం స్పందనలో అర్జీ సమర్పించారు. 2022 నుంచి 2025 మార్చి వరకు జిల్లాశాఖలో జరిగే అన్ని లావాదేవీలు, జమలు, ఖర్చులు, జీతభత్యాలు ఒక్కటే ఖాతా ద్వారా నిర్వహించడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దాతల సహాయాలు, సభ్యుల నమోదు వంటి అంశాలు స్పష్టమైన విధానాల ప్రకారం జరగాల్సిన సమయంలో అవి నిబంధనలకు విరుద్ధంగా, అసంబద్ధంగా నిర్వహించబడ్డాయని ఆరోపించారు. ఇప్పటికే జిల్లా అధికారులకు సమాచారం అందించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. కొంతమంది ఉన్నతాధికారులు అండదండలతోనే ఈ లోపాలు కొనసాగుతున్నాయని పలువురు లైఫ్ సభ్యుల అభిప్రాయంగా ఉందని వెల్లడించారు. డాక్టర్ పట్టాభి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఖాతాను జిల్లా ప్రధాన ఖాతాలో విలీనం చేయడం ద్వారా ఆర్థిక విషయాలలో మిస్మేనేజ్మెంట్ పెరిగిందని, దాంతో నష్టాలను చూపిస్తూ బ్లడ్ బ్యాంకును మూసివేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. ఇది ప్రజల ఆరోగ్య హక్కును తీవ్రంగా హరించడమేనని పేర్కొన్నారు. అంతేకాక, రెడ్‌క్రాస్ జనరల్ బాడీ మీటింగ్‌లో పాల్గొనాల్సిన సభ్యులను ప్రలోభపెట్టే ప్రయత్నాలపై కూడా గతంలో పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జరగాల్సిన జనరల్ బాడీ మీటింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసి, సంపూర్ణ స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య విలువలకు భంగం కలగకుండా, పారదర్శక పరిపాలనకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన వినతిలో స్పష్టంగా పేర్కొన్నారు.

# దాతల సహకారంతో దేవాలయ నిర్మాణం స్ఫూర్తిదాయకం

## తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్



పెనమలూరు, నియోజకవర్గం,(శుభోదయం న్యూస్): పమిడిముక్కల మండలం తాడంకి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయ నిర్మాణానికి దాతలు సుమారు ఆరు లక్షల అరవై ఆరు వేల రూపాయలను మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ చేతులమీదుగా ఆలయకమిటి సభ్యులకు అందజేశారు. దేవాలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాతలు కీర్తిశేషులు జంపాన నాంచారయ్య జ్ఞాపకార్థం సర్పంచ్ జంపాన ధనలక్ష్మి కుమారులు శ్రీనివాసరావు, రఘుబాబులు రూ ?1,11, 116 రూపాయలు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులు, రూ 1లక్ష, -కీర్తిశేషులు మారగాని సీతారామయ్య వెంకటేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు సుబ్బారావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు రూ 1, 11,116, -కీర్తిశేషులు పులి నరసింహారావు ,శ్యామలమ్మల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పులి గంగాధరరావు,ఆదిలక్ష్మి, సాయి, అంజి, రూ 1,11,1 16 రూపాయలు, -కీర్తిశేషులు పరిసే పోతురాజు, నాగేశ్వరమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు పరిసే శ్రీనివాసరావు మంగమ్మ,మహేశ్వరీలు రూ 1,11, 116 రూపాయలు, -మారగాని నాగేశ్వరరావు, సీతారామ, సత్య వరప్రసాద్, మహేష్, కుటుంబ సభ్యులు రూ 1, 11,116 రూపాయలు భూరి విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో రామాలయ నిర్మాణం చేపట్టడం అభినందనీయమన్నారు. గ్రామస్తులు, దాతలందరి సహకారంతో శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి దేవాలయ నిర్మాణం స్ఫూర్తిదాయకం అన్నారు. భగవత్ కార్యక్రమం చాలా గొప్పది అన్నారు. ఆలయ నిర్మాణానికి రైతులు భూరి విరాళాలు అందించడం అభినందనీయం అన్నారు. విరాళాలు అందించిన దాతలు.. అందిస్తున్న దాతలకు సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు. స్వచ్ఛందంగా ఆలయ నిర్మాణంలో భాగస్వాములై రాములోరి కృపాకటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు. తొలుత సర్పంచ్ జంపాన ధనలక్ష్మి నివాసానికి వెళ్ళి కాలికి గాయమై చికిత్స పొందుతున్న ఆమె మనవడు వార్షిక్ శ్రీనాధుని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీల నిధులు, విధులు, గ్రామ సచివాలయాల పనితీరు, 15 ఆర్థిక సంఘం నిధులు, ప్రభుత్వ పాలన విధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా(బాబు), టీడీపీ బి.సి.విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజులపాటి ఫణి, ఉయ్యూరు జడ్పీ హైస్కూల్ కమిటీ చైర్మన్ ఆరేపల్లి శివసాయి,తాడంకి శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం ప్రతినిధులు,స్థానికులు మారగని సుబ్బారావు జంపాన రాఘవయ్య మారగాని ప్రసాద్ ఈడే చిన్నోడు వీరంకి శ్రీనివాసరావు మరగాని మహేష్ ఇడే చిన్నోడు, వీరంకి శ్రీనివాసరావు, మారగాని మహేష్, ఈడే శివయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో వెండి పతకం సాధించిన నియా విజయ్



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : తొమ్మిదవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మోడరన్ పెంటాతలన్ ఛాంపియన్షిప్ లో సత్తా చాటిన నియా సాహస విజయ్ గోగులమూడి. అండర్ 9 మిక్సడ్ క్యాటగిరి లో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచి రజత పతకం కైకసం చేసుకుంది. ఈ సందర్భంగా నియా విజయ్ ని ఆంధ్రప్రదేశ్ మోడరన్ పెంటాతలన్ అధ్యక్షులు వెలగపూడి ఉజ్వల్ వెండి పతకాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రాలు మాట్లాడుతూ నియా విజయ్ అతి చిన్న వయసులో పతాక విజేతగా నిలవడం ఎంతో గర్వకారణంగా ఉందని, నియా విజయ్ కి క్రీడలలో మున్ముందు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నియా విజయ్ కి కృష్ణా డిస్ట్రిక్ట్ మోడ్రన్ వెంటాతలన్ ప్రధాన కార్యదర్శి మరీదు నరేంద్ర, ఉపాధ్యక్షులు కోట కృష్ణ మోహన్, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్ గోగులమూడి పాల్గొని నియా కు అభినందనలు తెలిపారు.

# ప్రపంచ మానవ అక్రమ రవాణా

## వ్యతిరేక దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని వాటి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల అక్రమ రవాణాకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఎక్కడైనా అక్రమ రవాణా జరుగుతుందని తెలిసి నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి లేదా 1800- 1027-222 కు సమాచారం ఇస్తే వెంటనే సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే బాలల రక్షణ కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం, ప్రతి సంవత్సరం జూలై 30న జరుపుకుంటున్నారు.మానవ అక్రమ రవాణా అనేది ఒక తీవ్రమైన నేరంగా పరిగణించాలన్నారు. దీనికి బాధితులుగా స్త్రీలు, పిల్లలు, వలసదారులు మరియు ఇతర బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉంటారన్నారు. అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అవగాహన కల్పించి, బాధితులకు సహాయం చేయాలని తెలిపారు. జిల్లాలో హెల్త్ ఎడ్యుకేషన్ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించి మానవ అక్రమ రవాణా పై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు.కార్యక్రమంలో శ్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభిరుచి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన శోభా యాత్ర-పార్టీ విసృత స్థాయి సమావేశం.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): బిజెపి జిల్లా అధ్యక్షులు అయిన అభిరుచి మధు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శోభా యాత్రకు రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ రాకతో కార్యకర్తల్లో ఊపునిచ్చింది.ఈ నేపథ్యంలో పద్మావతి నగర్ నుంచి శోభా యాత్ర ను అతిరధ బిజెపి నాయకులతో మొదలైంది.జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నుంచి భారీగా నాయకులు,కార్యకర్తలు,మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. బిజెపి కార్యకర్తల పండుగ అన్న రీతిలో కొనసాగింది.ర్యాలీ ప్రారంభంలో భారత మాతకు జై,జై శ్రీరామ్,దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి ,అభిరుచి మధు నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలు మారుమ్రోగయి.శోభా యాత్రలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.కార్యకర్తల్లో జోష్ నింపేందుకు రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ డప్పు కొట్టి జోష్ నింపారు.వారి ముందు ఒంటెలపై ,అశ్వాలు( గుర్రాలు) పై స్వారీ చేస్తూ ,శ్రీ రాముని వేషధారణలు,హరిదాసులు కీర్తనలు,శ్రీ రాముడు వేష ధారణలత్ టపాసుల మోతలు,డప్పు ,విద్యల మధ్య చెక్క భజనలు,కోలాటాలు,జన పాస్ గీతలతో ముందుకుసాగారు.భారీ బందోబస్తు మధ్య మున్సిపల్ కార్యాలయం మీదుగా దాదాపు గంట పాటు పెద్ద సంఖ్యలో శోభా యాత్ర సాగింది.

# సీపీఐ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి సీపీఐ బృందం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఆగస్టు నెలలో జరుగు సిపిఐ రాష్ట్ర 28 వ మహాసభలను జయప్రదం చేయాలని, రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ మరియు, సీపీఐ బృందం పిలుపు నీ చ్చారు. పెద్ద దోర్నాల మండల కేంద్రమైన దోర్నాలోని నటరాజ్ సెంటర్ నందు సీపీఐ రాష్ట్ర మహాసభలు. ఆగస్టు 28 వ మహాసభల కరపత్రాల పంపిణి, కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి శ్రీనివాస్, మాట్లాడుతూ ఆగస్టు నెలలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. గ్రామంలోని సీపీఐ నాయకులను, రైతు సంఘం నాయకులను,కార్మికులను కలుసుకున్నారు.వారి యోగ క్షేమలు అడిగి తెలుసుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఈ మహా సభల్లో పాల్గొనాలని ఆహ్వానం అందించారు.ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలిన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, మండల కార్యదర్శి విశ్వరూప ఆచారి పూర్ణ కంటి తిరుమలయ్య,, మరికొందరు నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో దొంగతనం




పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ పక్కన ఉన్న శ్రీ అభయ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయంలో రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని ఆవరణలోని సీసీ కెమెరాలు పగలగొట్టుకొని వెనుక వైపు నుంచి వచ్చి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి మూడు హుండీలు పగలగొట్టి నగదు సొమ్మును అపహరించినట్లు ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఆలేటి మల్లికార్జునరావు తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులను తన కుమారుని పెళ్లి ప్రత్యేకంగా ఆహ్వానించిన..... ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి



గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు జులై 29 (శుభోదయం న్యూస్): ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులను తమ కుమారుడు ప్రణయ్ రెడ్డి పెళ్లికి ప్రత్యేకంగా ఆహ్వానించారు సోమవారం పెళ్లి పత్రికను మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి మంజునాథ్ రెడ్డిలు ఉన్నారు.

# ఘనంగా పువ్వాడి రాధాకృష్ణ వర్ధంతి వేడుకలు నిర్వహించిన అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): మాజీ మండల టిడిపి అధ్యక్షుడు,మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కీ.శే పువ్వాడి రాధా క్రిష్ణ గారి 12వ వర్ధంతి కార్యక్రమాన్ని!స్థానిక శేషమహల్ ప్రాంగణంలో జరిగింది. ఈసందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.తదుపరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు గారు మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# 100% సుపరిపాలన తొలి అడుగు పూర్తిచేసిన నర్సింగ్ సాంబయ్య




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలోని బూత్ నెంబర్ 279 ఇంచార్జ్ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్ నరసింగు సాంబశివరావు పరిధిలోని ఇంటింటికి కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారి అదేశాలమేరకు 100% పూర్తిస్థాయిలో కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కే ఎస్ ఎస్ సభ్యులుగా బయ్యా నారాయణ, ఒగురు నరసింహారావు, పసుపులేటి నారాయణ, నరసింగు భాను కిరణ్, నక్క తిరుపతయ్య, నరసింగు అభిషేక్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# బండ్ల నారాయణ బూతులో కె ఎస్ ఎస్ సభ్యులను సత్కరించిన... పువ్వాడి వెంకటేశ్వర్లు ఉప్పలపాటి హరిబాబు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణంలోని ఇంచార్జ్ బండ్ల నారాయణ బూతు నెంబర్ 281 నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా కె ఎస్ ఎస్ సభ్యులను సత్కరించిన పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పువారి వెంకటేశ్వర్లు మరియు సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడుసుమల్లి ప్రభాకర్,నర్సింగ్ సాంబయ్య, గద్దె శేషు, మెంటా నరసింహారావు,తడికమళ్ళ సుబ్బారావు, కటకం శివ, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూముల సమస్యలను పరిష్కరించండి దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి



(శుభోదయం న్యూస్), బిట్రగుంట : దళితుల భూములసమస్యలను పరిష్కరించాలనిదళిత సంఘర్షణసమి తిజిల్లాఅధ్యక్షులు ఎస్.మల్లిపేర్కొన్నారు. గ్రీవెన్స్‌దేసంద ర్భంగాసోమవారం బోగోలు తహాశీల్దారు కార్యాలయం వద్దనిరసన తెలిపారు.తహాశీల్దార్ శ్రీనివాసులురెడ్డికిఅర్జీఅందచేసారు.ఈ సందర్భంగా మల్లిమాట్లాడుతూ నాగులవరం,చెన్నారెడ్డిపాలెం గ్రామాలలోభూములు ఆక్రమించుకుంటున్నారనితెలిపారు. కేశవరపుకుమారమ్మకుచెందిన 333సర్వేనంబర్‌లోగలభూమిని చేరెడ్డిసుబ్బరామిరెడ్డి,తండ్రి సుబ్బారెడ్డిఆక్రమించుకొన్నారని తెలిపారు. కుమారమ్మఉపాది పనులకోసంచెన్నైవెళ్ళిందన్నారు. ఆమె పొలాన్ని ఆక్రమించుకొని15 సంవత్సరాలనుండి సాగుచేసుకుంటున్నారని తెలిపారు.తానుభూమిని అమ్మడంకానిలీజుకుఇవ్వడంకాని చేయలేదని,పక్కభూమిని ఆక్రమించుకొనిదీనినికూడా ఆక్రమించుకొన్నారనితెలిపారు. ఇదేమిటని అడిగితే దళితులని అవమానంగా మాట్లాడుతున్నారనితెలిపారు. దళితులభూములుఒక్కొక్కరెడ్డి గారు25ఎకరాలదాకా ఆక్రమించుకొనిఉన్నారనితెలిపారు. 1981లోసిజెఎఫ్ఎస్ కింద3ఎకరాలుపేదలకుపంపిణీ చేసారన్నారు. ఈపంపిణీచేసిన భూములుమొత్తంకూడాగ్రామ పెత్తందారులుఆక్రమించుకొని సాగుబడిచేసుకుంటున్నారు. చేతిలోపదోపరకోపెట్టిసాగుబడి చేసుకొంటున్నారని తెలిపారు. కుమారమ్మఎవరికిఅమ్మలేదని తహాశీల్దార్‌కువిన్నవించగా బహిరంగవిచారణజరుపుతామని ఎవరి భూములు అన్యాక్రాంతమైన తిరిగితీసుకుంటామని తహాశీల్దార్ తెలిపారన్నారు.పైకార్యక్రమంలో జెడ్డావాసు,ఆత్మకూరుతేజ, భూహక్కుదారుల్కైనకేశవరపు కుమారమ్మపాల్గొన్నారు.

## సింగల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబును ఘనంగా సన్మానించిన తెలుగు మహిళలు



పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండల సింగిల్ విండో అధ్యక్షునిగా నూతనముగాఎన్నికైన సందర్భంగా ఆకులు వీధి బూతు నెంబర్ 281 లోని మహిళలు ఉప్పలపాటి హరిబాబుని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమళ్ళ ప్రభాకర్, బూత్ఇంచార్జ్ బండ్ల నారాయణ, నర్సింగ్ సాంబయ్య, మెంట నరసింహారావు, తడికిమల్ల సుబ్బారావు, కటకం శివ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేత లక్ష్యం దిశగా అడుగులు : మాదాస్ రమేష్ బాబు




పామూరు, మండల రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పెద్ద చెర్లోపల్లి మండలం పెద్ద ఇర్లపాడు రాయల్ నగర్ లో జనసేన నాయకులు మాదాసు రమేష్ బాబు మరియు మండల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో పెద్ద చెర్లోపల్లి మండల స్థాయి ఆత్మీయ సమావేశనికి నిర్వహించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న కనిగిరి నియోజకవర్గం జనసేన పార్టీ పాయింట్ అఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధనలో భాగంగా గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేత లక్ష్యం దిశగా అడుగులు జనసేన సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టీం 99 ఫౌండర్ పాలెం సురేష్ మరియు టీం సభ్యులు, మండల అధ్యక్షులు రమేష్, రాజా , వెంకట రావు, జనసైనికులు, వీర మహిళలు, తదితరులు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ప్రతేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా నందమూరి వసుంధర దేవి జన్మదిన వేడుకలు



లేపాక్షి మండల రిపోర్టర్ అమరేష్ (శుభోదయం న్యూస్) తెలుగుదేశం పార్టీ పార్టీ ఆధ్వర్యంలో లేపాక్షి మండల కేంద్రం లో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ గారి సతీమణి నందమూరి వసుంధర దేవి జన్మదిన వేడుకలు ఘనంగా లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అబిలాష్ నిర్వహించడం జరిగింది,అనంతరం విద్యార్థులకు పరీక్ష రాయడానికి అట్టలు, పెన్నులు, పెన్సిల్స్, ఎరెజర్స్, నోటుబుక్స్ అందించి విద్యార్థుల కేకు పంచడం జరుగుతుంది, విద్యకు సంబందించిన అన్నివిధాలా మునుముందు పార్టీ నుంచి సహాయాసహకారారు అందిస్తామని తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కోర్డినేటర్ జయప్ప,రాష్ట్ర కార్యదర్శి రామాంజినమ్మ,మార్కెట్ యార్డ్స్ డైరెక్టర్ లు మాలక్క,వెంకటలక్ష్మి, సింగల్ విండో అధ్యక్షులు నరసింహప్ప, అరుణ, చంద్రశేఖర్, సీ,టి, ఆంజనేయులు,ప్రకాష్,జయకృష్ణ రెడ్డి,అంగిడి అంజి,శంకరా, షేక్ష,శ్రీరామప్ప, రమేష్,అశ్వర్థప్ప,నాగప్ప,మంజు, సిద్దలింగప్ప, అనిల్,శ్రీను, ఆదినారాయణ, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దర్శన్ స్కూల్ "యజమాన్యంపై చర్యలు" తీసుకోవాలి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మంద మధుకర్ మాదిగ



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్ ) జూలై 28: ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అంజయ్య నగర్ లోని శ్రీ దర్శన్ స్కూల్ యజమాన్యం విద్యార్థులపై, వారి తల్లిదండ్రులపై దౌర్జన్యం చేయడాన్ని, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంద మధుకర్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. 1వ తరగతి విద్యార్థి స్కూల్ యూనిఫామ్ ధరించలేదని గంటపాటు విద్యార్థిని బయట నిలబెట్టారని ఎమ్మార్పీఎస్ నాయకులు, స్థానిక బస్తివాసులు పాఠశాల ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మంద మధుకర్ మాదిగ మాట్లాడుతూ... విద్యార్థి స్కూల్ యూనిఫామ్ వర్షం కారణాల వలన యూనిఫామ్ వేయలేదని వారి తల్లిదండ్రులు చెప్పిన కూడా వినకుండా, తల్లిదండ్రులపై స్కూల్ యాజమాన్యం దాడి చేయడని తీవ్రంగా ఖండిస్తున్నామని, స్కూల్ యజమాన్యంపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అల్వాల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.



స్కూల్ యజమాన్య పై చర్యలు తీసుకోకపోతే ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా నాయకుడు మక్కల నర్సింగ్ రావు, మక్కల అశోక్, విద్యార్థి తల్లిదండ్రులు మంజుల రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బ్యాగరి నరసింహ, సాయి మాదిగ, అనిల్ మాదిగ, బస్తీ వాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలాలమ్మ తల్లి చల్లగా ఉండాలి అమ్మ దీవెనలు అందరికీ ఉండాలి : గ్రామ ఆడపడుచులు



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం బుద్ధం గ్రామ దేవత పలాలమ్మ తల్లి ఆషాడ మాసం నెల రోజులు సారీ అమ్మవారికి సంబరాలు ఘనంగా నిర్వహించిన ఆడపడుచులు ఈ సందర్భంగా గుడి పూజారి కృష్ణమూర్తి పెద్దోడు మాట్లాడుతూ, ఈ సంవత్సరం బుద్ధం గ్రామంలో గ్రామ దేవత పలాలమ్మ తల్లికి రంగ రంగ వైభవంగా గ్రామ ఆడపడుచులు పూలమాలలతో పులిహోర పొంగళ్ళు డిజె బాక్సులతో కనకతప్పట్లతో నెల మొత్తం అమ్మవారికి ఎంతో ఉత్సాహంగా పూజలు పూజలు జరిపి గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో యాదవపాలెం మహిళలు భారీగా పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీసీల ఐక్యత కోసం చివర దాకా కృషి సీనియర్ బిసి నాయకులు ధరణికోట లక్ష్మీనారాయణ



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా కర్లపాలెం రాష్ట్రంలో బీసీల ఐక్యత కోసం బీసీల సమస్యల పట్ల నిరంతరం కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని, దాంట్లో భాగంగానే కర్లపాలెంలో సమావేశం నిర్వహించామని ఈ సందర్భంగా ధరణికోట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలో పలు మండలాల్లో బీసీ సోదరులను కలసి వారి సమస్యలను తెలుసుకొని రాబోయే రోజుల్లో ఒక మంచి ప్రణాళికతో అందరినీ కలుపుకొని ప్రయాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, మా సోదరుడు బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ 20 సంవత్సరాల నుండి బీసీల ఐక్యత కోసం ఎక్కడ బీసీలకు ఇబ్బంది ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కలుపుకొని కార్యక్రమాలు జరపడం, సమస్యలు పరిష్కరించే దిశగా ప్రయాణం చేయడం అన్ని సంఘాలతో కులమత బేధం లేకుండా సన్నిహితంగా ఉంటూ ఆయన ప్రయాణం ఎంతో ఆదర్శప్రాయమని, ప్రతి ఒక్కరు కూడా రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేస్తూ అందరూ కలిసి రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ మాచవరం శ్రీనివాసరావు, ప్రకాశం జిల్లా బీసీ సమన్వయ కమిటీ కన్వీనర్ గుంటూరు మస్తాన్రావు, అయ్యప్ప తదితరుని కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోలాహలంగా మారిన"బీద" కార్యాలయం



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలిసభ్యులతో 2025-26 సంవత్సరానికిగాను ఏర్పాటుచేసినఉభయసభల సంయుక్తకమిటీలలో శాసనమండలిసభ్యులు,టిడిపి జాతీయప్రధానకార్యదర్శి బీదరవిచంద్రకిచోటుదక్కింది. వెనుకబడినవర్గాల(బీసీ)సంక్షేమ కమిటీఛైర్మన్ మరియు శాసనమండలిసభానియమాల కమిటీసభ్యుడిగాబీదరవిచంద్ర నియమితులయ్యారు. ఈ సందర్భంగాపలుబీసీసంఘాల నేతలుపుష్పగుచ్చాలు, పూలమాలలు,శాలువాలతో బీదరవిచంద్రనుసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సాధికారసమితి కన్వీనర్ పి.యల్.రావు నేతృత్వంలోబీసీనేతలుబీద రవిచంద్రనిగజమాలతో సన్మానించారు.బీదరవిచంద్రకి శుభాకాంక్షలుచెప్పేందుకువచ్చిన టిడిపిశ్రేణులతోనెల్లూరునగరం మాగుంటలేఅవుట్ లోనివారి కార్యాలయం కిక్కిరిసింది.

## : ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు : డిఆర్ఓ భుజంగరావు




మెదక్ జూలై 28 (శుభోదయం ప్రతినిధి - మల్లొడ్డికృష్ణ): గ్రామ పాలన అధికారి , లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు డిఆర్ఓ భుజంగరావు పటిష్ట బందోబస్తు నడుమ పరీక్షకు సంబంధించిన మెటీరియల్ జేఎన్టీయూ హైదరాబాద్ కు తరలించడం జరిగింది ఆదివారం గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్ల నియామకం కోసం మెదక్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా సెంటర్ ను డి ఆర్ వో భుజంగరావు, మెదక్ ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్, సర్వే ల్యాండ్ ఏ.డి, సంబంధిత పోలీస్ యంత్రాంగం తో కలిసి డిఆర్ఓ భుజంగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి , లైసెన్సెడ్ సర్వేయర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని,పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించామని. అభ్యర్థుల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామన్నారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు కొనసాగిన గ్రామ పాలన అధికారి పరీక్షకు 73 మంది అభ్యర్థులకు గాను, 63 మంది హాజరయ్యారని, 10 మంది గైర్హాజరు అయినట్లు డిఆర్ఓ భుజంగరావు తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షకు సంబంధించి ఉదయం సెషన్ లో 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగిన పరీక్షకు113 మంది అభ్యర్థులకు గాను 105మంది హాజరయ్యారని,08 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు . లైసెన్సెడ్ సర్వేయర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే పరీక్షను కూడా కట్టుదిట్టంగా నిర్వహించామని అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు తో పాటు ఎలాంటి కాపీ జరుగకుండా పరీక్ష ను సజావుగా జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల మెటీరియల్ను పటిష్ట బందోబస్తు నడుమ హైదరాబాద్ జెఎన్టుకు తరలించడం జరిగిందని ఆయన వివరించారు.

## గ్రీవెన్స్ లో 120 దరఖాస్తులు స్వీకరణ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జూలై 28 (శుభోదయం ప్రతినిధి - మల్లొడ్డికృష్ణ): సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్య ల పైన జిల్లా కలెక్టర్ కు వినతులను సమర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యత యుతంగా పని చేయాలన్నారు.గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ... సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. ప్రతీ వారం వచ్చే వినతులను ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు . క్షేత్ర స్థాయిలో ఆర్జిదారుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.ఈ నాటి ప్రజావాణి కార్యక్రమానికి 120 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని భూ సమస్యలు - 50 పెన్షన్ - 15 ఇందిరమ్మ ఇండ్లు - 18 ఇతర సమస్యలు - 37 దరఖాస్తులు ఉన్నాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఓ భుజంగరావు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల దగ్గరకు వెళ్ళరాదు అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జూలై 28 (శుభోదయం ప్రతినిధి - మల్లొడ్డికృష్ణ): భారీ వర్షా ల వలన ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గర కు వెళ్ళరాదని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. ఆదివారం హవేలీగాన్ పూర్ మండలం దూప్ సింగ్ తండా భారీ నీటి ప్రవాహం కారణంగా వాగు పొంగి పొర్లుతుంది..రెవిన్యూ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు వరద ఉధృతి ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు చెరువులు దగ్గరకు వెళ్ళరాదని వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే నివేదించాలని ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్ళకుండా చూడాలన్నారు.ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని గురించి అధికారులు అడిగి తెలుసుకున్నారు.

## బాన్సువాడ డీఎస్పీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన బీర్కూర్ నాయకులు.




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి నీ మరియు బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్యాను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ క్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ యామ రాములు,నాయకులు శశికాంత్,శంకర్,దుంపల రాజు,లాయల్, కొరిమే రఘు,ప్రవీణ్,పృథ్వీ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను రీ సైకిలింగ్ చేసి పర్యావరణంపై దుష్ప్రభావం తగ్గించాలి నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్)చెత్తను రీ సైకిలింగ్ చేసి పర్యావరణం పై దుష్ప్రభావం తగ్గించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం గౌతమి నగర్ లోని డి ఆర్ సి సి కేంద్రం , క%శీ%పోస్ట్ యార్డ్ లలో వేస్ట్ ఆడిట్ నిర్వహించారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ చెత్తతో సంపద సృష్టించడానికి అపార అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఆ




అవకా శాలను సద్వినియోగం చేసుకోవడానికి పొడి చెత్త , తడి చెత్త వేర్వేరుగా సేకరించి రీ సైకిలింగ్ ప్రక్రియ విజయవంతంగా కొనసాగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. కాగా ఆయన అంతకుముందు 7 బి కాలనీ విట్టల్ నగర్ లో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ గుర్తించి శుభ్రం చేసి ముగ్గులు వేసి అక్కడ చెత్త పడ వేయవద్దని చుట్టు ప్రక్కల వారికి అవగాహన కల్పించారు. చెత్త డంప్ యార్డ్ సందర్శించి అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సి ఓ శ్వేత ,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , వార్డు అధికారులు , సానిటరీ జవాన్లు ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# : విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూలై -28: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు విశేష శ్రద్ధ చూపిస్తున్నారు. విద్యార్థుల శారీరక,మానసిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరం ఆర్‌బిఎస్‌కే రాష్ట్రీయ బాల్ స్వస్థ్య కార్యక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కేంద్ర ఆరోగ్య శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం లక్ష్యం ం 0 నుండి 18 ఏళ్ల వయసున్న బాలబాలికల్లో ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించటం.డాక్టర్ శివ సంతోష్ బాబు నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులకి దంత ఆరోగ్యం, హిమోగ్లోబిన్ స్థాయి, కళ్ల చూపు, బరువు, రక్తపోటు వంటి అంశాలపై పరీక్షలు చేశారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చురుకుగా పాల్గొన్నారు..

# అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం : చొల్లేటి మాధవరెడ్డి




శుభోదయం న్యూస్, సంగెం : సంగెం మండల కేంద్రంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సంగెం మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో నిన్న పరకాల బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి చేపట్టిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మాట్లాడుతూ చేసిన అనుచిత, అహంకారపూరిత వ్యాఖ్యలను ఖండిస్తూ సంగెం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో కేటీఆర్ దిష్టిబొమ్మను తగలబెట్టడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాదవరెడ్డి మాట్లాడుతూ కేటీఆర్, ధర్మారెడ్డి నిజా నిజాలు తెలుసుకోకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ముక్త కంఠంతో ఖండించడం జరిగింది. కేటీఆర్ ధర్మారెడ్డి కి దమ్ము ధైర్యం ఉంటే ప్రజల్లోకి వచ్చి ఘటన ఎక్కడైతే జరిగిందో ఘటన జరిగిన నల్లబెల్లికి రా వచ్చి అక్కడ జరిగిన యూరియా అక్రమ రవాణా జరుగుతుంటే దాన్ని కాంగ్రెస్ పార్టీ వాళ్ళ అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తున్న యూరియా బస్తాలకు అడ్డుపడి అట్టి బస్తాలను గ్రామపంచాయతీ వారికి అప్పజెప్పి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి దానిపై సరైన విచారణ జరిపి దోషులను శిక్షించే విధంగా చేసినారు.అట్టి విషయం పై కేటీఆర్ పూర్తిస్థాయిలో తెలుసుకోకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని బదనాం చేసే విధంగా తన అహంకార పూరిత వైఖరితో తో మహిళా సమాజాన్ని నమ్మించే ప్రయత్నంలో మహిళా రైతుపై కాంగ్రెస్ ప్రభుత్వం వారు నాన్ బేలబుల్ కేసు పెట్టినారని వ్యాఖ్యానించడం సిగ్గుచేటు కానీ అది నిజమో కాదో తెలుసుకొని అసలు మహిళపై కేసే కాలేదు కావున పోలీస్ స్టేషన్లో అలాంటివి ఏమన్నా మహిళపై కేసు పెట్టారో లేదో తెలుసుకోకుండా కేటీఆర్ నిజా నిజాలు తెలుసుకోకుండా అసత్య పు మాటలు మాట్లాడడం సిగ్గు చేటు అని దొంగే దొంగ దొంగా అని అరిచినట్టుగా ఉంది అంతే కానీ అక్కడ జరిగిన వాస్తవం ఏందంటే బిఆర్ఎస్ వాళ్లే అట్టి యూరియా బస్తాలను పిఏసిఎస్ సొసైటీ గోదాం నుండి దొంగతనంగా తీసుకు వెళ్లిన యూరియా బస్తాలను దుకాణం నుండి తీసుకువెళ్లడం జరిగింది అని చెబుతున్నాడు అంటే తను అసలువిషయం తెలుసుకోకుండా ఎంత అజ్ఞానంతో మాట్లాడుతున్నాడో మతితప్పి మాట్లాడుతున్నాడో అర్థం కావడంలేదు తను చేసిన వ్యాఖ్యలపై సంగెం మండల, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మా ప్రజా ప్రభుత్వం రైతు ప్రభుత్వం నిజాయితీగా రైతులకు సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం ప్రతి రైతు బాగుకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం ద్వారా రైతుల ముఖాల్లో సంతోశాన్ని చూడలేక మీరు ఓర్చుకోలేకపోతున్నారు దానికి త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రైతులు ప్రజలు మీకు తగిన బుద్ధి చెబుతారు మా ప్రజా ప్రభుత్వంపై ఇలాంటి అబాండాలు వేసి కాంగ్రెస్ పార్టీని కావాలని బదనాం చేయాలని చూస్తే రాబోయే ఎన్నికలలో ప్రజలు కేటీఆర్, టిఆర్ఎస్ పార్టీ తరఫున ఎన్నికలలో నిలబడే అభ్యర్థులకు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్పల్లి రమేష్, మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, నరసింహ నాయక్, మాజీ సర్పంచులు కిషోర్, ఇండ్ల.రవి, మేకల అనిల్, గోపతి రవి, జగన్నాచారి, కవిత, ఆగపాటి రాజు, ఎండి పాషా. అంజన్ రావు. పులి సాంబయ్య, మండల పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మహిళ నాయకురాళ్లు వివిధ గ్రామాల ఇన్చార్జిలుతదితరులు పాల్గొన్నారు.

# హైపర్ మార్ట్ ను ప్రారంభించిన మాదిరి దేవేందర్ రాజు



పటాన్చెరు : (శుభోదయం న్యూస్) : పటాన్‌చెరు జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని ప్రణీత్ ప్రణవ్ నైట్‌వుడ్స్‌లో ఏర్పాటు చేసిన హైపర్‌మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించిన ఎండిఆర్ ఫౌండేషన్ ఫౌండర్ పటాన్‌చెరు మాజీ సర్పంచ్ మాదిరి దేవేందర్ రాజు. ఈ సందర్భంగా దేవేందర్ రాజు మాట్లాడుతూ షాపింగ్‌కి అన్ని విభాగాల్లో నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంచిన ఈ హైపర్‌మార్ట్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఒక మంచి వాణిజ్య వేదిక. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే దీని లక్ష్యం" అని తెలిపారు. హై పవర్ మార్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.



# ఉచిత రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేయద్దు ప్రజలకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్చెరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వరూప, ఆయా మండలాల తహసిల్దారులు, రేషన్ డీలర్ల ప్రతినిధులతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా.. అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. నూతన రేషన్ కార్డులు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులందరూ హాజరయ్యేలా ఆయా మండలాల తహసిల్దార్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, ఆయా మండలాల తహసిల్దార్లు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మా కుమార్తె వివాహానికి హాజరుకండి.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఆహ్వానించిన జగ్గారెడ్డి సతీమణి నిర్మల జయప్రకాశ్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ఆగస్టు 7వ తేదీన సంగారెడ్డి లోని రామ మందిరంలో నిర్వహించనున్న తమ కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి సతీమణి ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో గూడెం మహిపాల్ రెడ్డికి జగ్గారెడ్డి సతీమణి తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## రెండు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంచాయతీరాజ్ శాఖ ప్రతిపాదన




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జూలై -28: రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను ఈసారి రెండు దశల్లో నిర్వహించాలని పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదించింది.గతంలో మూడుదశలుగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను ఈసారి రెండు దశల్లో పూర్తి చేసేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు ఈసీకి నివేదించింది.ఈ నేపథ్యంలో సీఎంఈవోలు , డీపీవోలకు అన్ని జిల్లాల్లో ఎన్నికల ఏర్పాట్లు ప్రారంభించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఇకపోతే, ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం సుదీర్ఘ ప్రణాళికను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను పంచాయతీరాజ్ శాఖ ఆదేశించింది.

# 90 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) జులై -28: పెద్దపల్లి మండలం, గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాల్లో సోమవారం రోజున 90 లక్షల రూపాయల నిధులతో పలు డ్రైనేజిలు, సిసి రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ముత్తారం గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభోత్సవం చేసి అలాగే గౌరెడ్డిపేట, ముత్తారం గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. తాను కూడా 24 గంటల్లో 18 గంటలు ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. యూత్ కాంగ్రెస్ నాయకులు. మహిళలు, పలు గ్రామాల ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం వద్ద సమస్యల అర్జీల స్వీకరణ కార్యక్రమం




నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు శుభోదయం న్యూస్: నెల్లూరు జిల్లా సైదాపురం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రజలు తమ సమస్యలపై డిప్యూటీ తాసిల్దార్ పి.ఆశాజ్యోతి కి ఫిర్యాదు చేశారు. స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ పి.ఆశాజ్యోతి ఫిర్యాదులను పరిశీలించి బాధితుల సమస్యను పరిష్కరించడానికి చర్యలు త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని ఫిర్యాదుదారులకు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ పి.ఆశాజ్యోతి. మండల పరిషత్ సిబ్బంది మరియు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "సుపరిపాలనలో తొలిఅడుగు" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



(శుభోదయం న్యూస్), బిట్రగుంట: కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డితో కలిసి అల్లూరు మండలంలోని ఇందుపూరు, ఎస్టీ కాలనీనుండి ప్రారంభమైన "సుపరిపాలనలోతొలిఅడుగు" కార్యక్రమంలోసోమవారం టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీబీదరవిచంద్రపాల్గొన్నారు తెలుగుదేశంపార్టీ జాతీయఅధ్యక్షుడునారాచంద్రబాబునాయుడు పిలుపుమేరకునిర్వహించిన "సుపరిపాలనలోతొలిఅడుగు" కార్యక్రమాన్నిఇందుపూరు గ్రామస్తులుఘనంగాస్వాగతించి హారతులుపట్టారు. ఇందుపూరుగ్రామంలో40లక్షల రూపాయలవ్యయంతోనిర్మించిన సచివాలయంభవనం,25.90 లక్షలరూపాయలతోనిర్మించినసీసీ రోడ్లనుకావలిశాసనసభ్యులు దగుమాటివెంకటకృష్ణారెడ్డితోకలిసి బీదప్రారభించాడు.అనంతరం ఇంటింటికితిరిగికరపత్రాలను అందించికూటమిప్రభుత్వ నేతృత్వంలోరాష్ట్రంలో జరుగుతున్నఅభివృద్ధి,సంక్షేమం గురించిస్థానికులకు వివరించారు. స్థానికమరియుప్రజాసమస్యలపై ఆరాతీసికూటమిప్రభుత్వం అందిస్తున్నసంక్షేమఅభివృద్ధి పథకాలఅమలుపైస్థానిక ప్రజల అభిప్రాయాలనుఅడిగి తెలుసుకున్నాను పైకార్యక్రమంలోపైడేరుడిస్ట్రిబ్యూటరీకమిటిచేర్మేన్ బీదాగిరిధర్,రత్తయ్య,స్థానికప్రజాప్రతినిదులు,తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, అధికారులుతదితరులుపాల్గొన్నారు.

## సిగాచి పరిశ్రమ కార్మికులకు పరిహారం అందేనా?? మాజీ మంత్రి హరీష్ రావు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ






పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సిగాచి పరిశ్రమ ప్రమాద బాధితుల పక్షాన సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ ను కలిసి డెడ్ బాడీలు అప్పగించడంలో పరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత బాధ్యతారహితంగా ఉందన్నారు. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికేట్ ఎప్పుడు ఇస్తారు. అని బాధితులు అడిగితే, ఎస్ ఎల్ బీ సీ ఘటనలో శవాలు కూడా రాలేదు, మీకు బూడిదైనా దొరికింది అని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని చెబుతున్నారు. ఏపీ, బిహార్, జార?ండ్, యూపీ నుంచి రావాలంటే, ఉండాలంటే 20, 30 వేలు ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు, సునీత లక్ష్మారెడ్డి, నాయకులు ఆదర్శ్ రెడ్డి, గడీల శ్రీకాంత్ గౌడ్, సోమిరెడ్డి, వెంకటేశం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలోని రామారావు పల్లి గ్రామంలో పర్యటించిన మనాలి ఠాకూర్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్న మనాలి ఠాకూర్



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు పాలకూర్తి మండలంలోని రామారావుపల్లి గ్రామంలో పర్యటన నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ,గ్రామ రైతులతో వ్యక్తిగతంగా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆమె గ్రామ పొలాలను సందర్శించి, రైతుల సాగు పరిస్థితులు, పంటల ప్రగతి, నీటి వనరులు, మరియు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రైతుల సమస్యలను ఎంతో ఓర్పుగా విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యే కి నివేదించబడతాయని ఆమె హామీ ఇచ్చారు. రైతులు ఈ కార్యక్రమానికి సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు, మనాలి ఠాకూర్ వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, స్వయం సహాయ సంఘాల అభివృద్ధికి అనుకూల చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పట్టాలు తప్పిన రైలు.. ముగ్గురు మృతి, 34 మందికి గాయాలు జర్మనీలో




ఘోర రైలు ప్రమాదం జరిగింది. 100 మందితో వెళ్తున్న రైలు పట్టాలు తప్పడంతోముగ్గురు మృతిచెందగా, 34 మంది గాయపడ్డారు.ఘోర రైలు ప్రమాదం జరిగింది. 100 మందితో వెళ్తున్న రైలు పట్టాలు తప్పడంతో ముగ్గురు మృతిచెందగా, 34 మంది గాయపడ్డారు. జర్మనీలోని సిగ్మరింగెన్ పట్టణం నుంచి ఉల్మ్ నగరానికి వెళ్తున్న ప్యాసింజర్ రైలు ఆదివారం సాయంత్రం 6.10 గంటలకు (అక్కడి కాలమానం ప్రకారం) బాడెన్-వుర్టెంబర్గ్ పరిధిలోని రీడ్లింగెన్ పట్టణానికి సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులు మృతిచెందారని పోలీసులు తెలిపారు. అయితే తొలుత నలుగురు మరణించారని అధికారులు ప్రకటించారు. అనంతరం ముగ్గురు మాత్రమే చనిపోయారని, మరొకరి పరిస్థితి విషమంగా ఉందని చెప్పారు. రెండు రైలు బోగీలు పట్టాలు తప్పాయని, దానికిగల కారణం తెలియరాలేదని వెల్లడించారు. ప్రమాదం నేపథ్యంలో ఆ మార్గంలో 40 కిలోమీటర్ల మేర రైళ్ల రాకపోకలను నిలిపివేశారు.జర్మన్ చాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. రవాణా మంత్రులతో మాట్లాడుతున్నానని, అత్యవసర సేవలను అందించాలని కోరానన్నారు. 2022 జూన్‌లో దక్షిణ జర్మనీలోని బవేరియన్ ఆల్పైన్ రిసార్ట్ సమీపంలో ఓ రైలు పట్టాలు తపడ్డంతో నలుగురు మృతిచెందారు. 1998లో లోయర్ సాక్సోనీలోని ఎస్చెడ్‌లో హై-స్పీడ్ రైలు పట్టాలు తప్పగా, 101 మంది మృతిచెందారు.

## పది వేలు అప్పుగా ఇవ్వనందుకు.. వ్యక్తిని హత్య చేసిన సహోద్యోగి




పది వేలు అప్పుగా ఇవ్వనందుకు ఒక వ్యక్తిని సహోద్యోగి హత్య చేశాడు. ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహాన్ని పడేశాడు. ఆ వ్యక్తి మిస్సింగ్‌పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరకు నిందితుడైన సహోద్యోగిని అరెస్ట్ చేశారు.న్యూఢిల్లీ: పది వేలు అప్పుగా ఇవ్వనందుకు ఒక వ్యక్తిని సహోద్యోగి హత్య చేశాడు. ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహాన్ని పడేశాడు. ఆ వ్యక్తి మిస్సింగ్‌పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరకు నిందితుడైన సహోద్యోగిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 42 ఏళ్ల సీతా రామ్ గత పదేళ్లుగా ఢిల్లీలోని ఛత్తర్‌పూర్‌లో ఉన్న ప్రైవేట్ ఫామ్‌హౌస్‌లో పని చేస్తున్నాడు. అతడు ఒంటరిగా అక్కడ నివసిస్తున్నాడు.కాగా, 47 ఏళ్ల చంద్ర ప్రకాష్ అదే ఫామ్‌హౌస్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సీతా రామ్‌ను అతడు పది వేలు అప్పు అడిగాడు. ఇవ్వకపోవడంతో వారిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో చంద్ర ప్రకాష్ ఆగ్రహించాడు. బండరాయితో మోది సీతా రామ్‌ను హత్య చేశాడు. ఆ ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహాన్ని పడేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు.మరోవైపు జూలై 26న ఫామ్‌హౌస్ మెయిన్ గేట్ తెరిచి ఉండటాన్ని మిగతా పనివాళ్లు గమనించారు. సీతా రామ్ కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో అతడి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి మొబైల్ ఫోన్ డాటా, సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు.అయితే, చంద్ర ప్రకాష్ కూడా కనిపించకపోవడంతో అతడిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. పాలం ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రశ్నించగా పది వేలు అప్పు ఇవ్వనందుకు జరిగిన ఘర్షణలో సీతా రామ్‌ను హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద



శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతున్నది. దీంతో అధికారులు 3 గేట్లను 10 అడుగుల ఎత్తులో తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.శ్రీశైలం : శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతున్నది. దీంతో అధికారులు 3 గేట్లను 10 అడుగుల ఎత్తులో తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లోకి ఇన్ ఫ్లో 1,69,044 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1,47,195 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.50 అడుగులు గా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ 215.7080 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202.0439 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.మరోవైపు ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండాలా మారింది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.కాగా, సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది

## నదిలో మృతదేహం లభ్యం



పాపన్నపేట, జులై 28 (శుభోదయం ప్రతినిధి - మల్దొడ్డి కృష్ణ): ప్రమాదవశత్తూ ఓ యువకుడు నీటిలో గల్లంతైన సంఘటన పాపన్నపేట మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. బాచారం గ్రామానికి చెందిన షాబాజ్ (25) ఆదివారం స్నేహితులతో కలిసి ముద్దాపూర్ శివారు లోని మంజీరా నది వంతెన వద్దకు వెళ్లాడు. సరదాగా నదిలోకి దిగాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో గల్లంతయ్యాడు. స్నేహితులు కుటుంబీకులకు,పోలీసులకు సమాచారం అందించారు. గజ ఈతగాళ్ళ సహాయంతో ఆదివారం,సోమవారం నదిలో గాలింపు చేపట్టగా అతడి మృతదేహం లభ్యమైంది. మృతుడి తండ్రి గౌస్ పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

## వానాకాలంలో వచ్చే ఈ వ్యాధుల విషయంలో బీ కేర్‌ఫుల్



వర్షాకాలంలో అనేక వ్యాధులు ప్రబలుతుంటాయి. గాలిలో తేమ, చుట్టూ ఉన్న ధూళి లేదా నిలిచిపోయిన నీరు దోమలకు, బ్యాక్టీరియాకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఫలితంగా వైరల్ జ్వరం, జలుబు-దగ్గు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో అనేక వ్యాధులు ప్రబలుతుంటాయి. గాలిలో తేమ, చుట్టూ ఉన్న ధూళి లేదా నిలిచిపోయిన నీరు దోమలకు, బ్యాక్టీరియాకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఫలితంగా వైరల్ జ్వరం, జలుబు-దగ్గు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది. ఈ సీజన్‌లో వైరల్ జ్వరం అత్యంత సాధారణమైనది. అలసట, జ్వరం, ఒంటి నొప్పులు, గొంతు నొప్పి, దగ్గు లాంటివి వైరల్ ఫీవర్‌కు ప్రారంభ లక్షణాలు. మలేరియా, డెంగ్యూలో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయి. కాబట్టి వాటిని కూడా వైరల్ జ్వరాలుగా భావించి నిర్లక్ష్యం చేస్తే చాలా ప్రమాదమని నిపుణులు చెబుతున్నారు.డెంగ్యూ, మలేరియా వర్షాకాలంలో వచ్చే అత్యంత తీవ్రమైన జ్వరాలు. డెంగ్యూ దోమలు పగటిపూట కుడుతాయి. మలేరియా వ్యాప్తిచేసే దోమలు రాత్రిపూట కుడతాయి. రెండు సందర్భాల్లోనూ జ్వరం, తలనొప్పి, చలి, ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోవడం, శరీరంపై ఎర్రటి దద్దుర్లు కనిపిస్తాయి. కాబట్టి వర్షాకాలంలో పరిశుభ్రత చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో టైఫాయిడ్, నీటి ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లు కూడా వేగంగా వ్యాపిస్తాయి. మురికి నీరు తాగడం లేదా బయట ఉండే ఆహారం తినడంవల్ల కడుపు నొప్పి, విరేచనాలు, వాంతులు, బలహీనత, హై ఫీవర్ వచ్చే అవకాశం ఉంది.అందువల్ల వానాకాలంలో బయటి ఆహారం తినపోవడం మంచిది. కట్ చేసి ఉంచిన పండ్లు లేదా రోడ్డు పక్కన లభించే చాట్ వంటి ఆహార పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు ప్రధాన కారణం కావచ్చు. కాబట్టి బయట ఫుడ్ తినకుండా ఇంటి భోజనం తీసుకుంటూ గోరువెచ్చని నీళ్లు తాగండి. వర్షాకాలంలో ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా సర్వసాధారణం. అధిక చెమట, తడిగా ఉన్న బట్టలు ఫంగల్ పెరుగుదలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ముఖ్యంగా మెడ, చంకలు లేదా కాలి వేళ్ల మధ్య చర్మం ఒకదానికొకటి తాకే ప్రదేశాలలో ఇన్ఫెక్షన్ త్వరగా సంభవిస్తుంది. కాబట్టి తేలికపాటి దురదను కూడా విస్మరించకుండా వైద్యులను సంప్రదించడం మంచిది.

### జాగ్రత్తలు

వర్షాకాలంలో వ్యాధుల బారినపడకుండా ఉండటానికి కొన్ని జాగ్రత్తలు పాటించడం అవసరం. తరచూ సబ్బుతో చేతులు కడుక్కోవాలి. పరిశుభ్రమైన నీరు తాగాలి. తినడానికి ముందు చేతులు కడుక్కోవాలి. ఇంట్లో దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలి. పిల్లలకు పరిశుభ్రత పాటించడం నేర్పాలి. జ్వరం మూడు రోజులైనా తగ్గకుంటే వైద్యుడిని సంప్రదించాలి. ఇలా పరిశుభ్రత పాటిస్తే మిమ్మల్ని, మీ కుటుంబాన్ని వర్షాకాలం వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చు.

## ఎ టెకీల గుండెల్లో ఏఐ గుబులు.. పెద్ద సంఖ్యలో లేఆఫ్స్ ప్రకటించిన టీసీఎస్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ సహా టెక్ సంస్థలు




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి.టెకీల గుండెల్లో ఏఐ గుబులు.. పెద్ద సంఖ్యలో లేఆఫ్స్ ప్రకటించిన టీసీఎస్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ సహా టెక్ సంస్థలు ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను (%జుఎజూశ్రీశీఎవవం%) తొలగిస్తున్నాయి. కరోనా వైరస్ వ్యాప్తి కారణంగా 2019లో మొదలైన ఈ కోతలు.. ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఈ ఏడాది కూడా వందలాది కంపెనీలు.. లక్షలాది మంది ఉద్యోగులను తొలగించాయి. టీసీఎస్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు వేల సంఖ్యలో ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి.

### టీసీఎస్‌లో 12వేల మంది ఔట్..!

కృత్రిమ మేధ రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) తన మొత్తం ఉద్యోగులలో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అత్యంత వేగంగా సాంకేతిక మార్పులు చోటుచేసుకుంటున్న వేళ భవిష్యత్తు అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సంసిద్ధంగా ఉండక తప్పదని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఖ్యను ఎందుకు తగ్గించవలసి వస్తోందన్న ప్రశ్నకు యావత్ ఐటీ పరిశ్రమ మార్పు చెందుతున్నదని, పని చేసే విధానాలు మారుతున్నాయని ఆయన బదులిచ్చారు. 2025 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 6.13 లక్షల మంది టీసీఎస్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 2 శాతం మంది అంటే సుమారు 12,200 మంది ఉంటారు. లేఆఫ్‌లు జూనియర్ లెవెల్‌లో కాకుండా మిడిల్ మేనేజ్‌మెంట్, సీనియర్ లెవెల్స్‌లో అధికంగా ఉంటాయని కృతివాసన్ స్పష్టం చేశారు.

### మైక్రోసాఫ్ట్‌లో 9 వేల మందికి ఉద్వాసన

వ్యయ నియంత్రణలో భాగంగా సాఫ్ట్‌వేర్ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ మరోసారి భారీగా ఉద్యోగుల తొలగింపును చేపట్టింది. మొత్తం ఉద్యోగుల సంఖ్యలో 4 శాతానికి తక్కువ కాకుండా తొలగించాలని నిర్ణయించింది. దీంతో సుమారు 9 వేల మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఈ తొలగింపులు %శఎశీఇ%, గేమింగ్ విభాగాల్లో ఉండనున్నాయి. గత 18 నెలల కాలంలో మైక్రోసాఫ్ట్ చేపట్టనున్న నాలుగో అతిపెద్ద ఉద్యోగాల కోత ఇదే కావొచ్చని టెక్ వర్గాలు భావిస్తున్నాయి.కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరి, జూన్ నెలల్లో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తూన్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

### ఇంటెల్‌లో 20 శాతం కోత

మరోవైపు, ఈ ఏడాది సుమారు 25 వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్టు ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఇంటెల్ ఇటీవల ప్రకటించింది. ఇది మొత్తం ఉద్యోగుల్లో 20 శాతం. చిప్ డిజైన్, క్లౌడ్ ఆర్కిటెక్చర్, ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు లేఆఫ్స్‌కు ప్రభావితం కానున్నారు. సమర్థతను పెంచి, చిన్న బృందాలతో వేగంగా పనిచేయడమే తమ లక్ష్యమని కంపెనీ నూతన సీఈవో లిప్-బు టాన్ పేర్కొన్నారు.


### ఐబీఎమ్‌లో 8 వేల మందిపై వేటు..

టెక్ దిగ్గజం ఐబీఎమ్ కూడా పెద్ద సంఖ్యలో ఉద్యోగులను తొలగించినట్లు సమాచారం. దాదాపు 8 వేల మంది ఉద్యోగులపై వేటు వేసినట్లు తెలిసింది. లేఆఫ్స్‌కు గురైన వారిలో ఎక్కువ భాగం హెచ్‌ఆర్ విభాగం నుంచే ఉన్నట్లు తెలిసింది. ఆటోమేషన్ ప్రచారంలో భాగంగా ఐబీఎమ్ ఇటీవలే హెచ్‌ఆర్ సిబ్బందిలో కొంత భాగాన్ని ఏఐ వ్యవస్థలతో భర్తీ చేసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దాదాపు 200 మంది స్థానాలను ఏఐతో భర్తీ చేశారు.

### అమెజాన్, గూగుల్, మెటా..

ఇవేకాకుండా అమెజాన్, గూగుల్, మెటా వంటి ఇతర అగ్రశ్రేణి ఐటీ కంపెనీలు కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. అమెజాన్ తన బుక్స్, కిండిల్ విభాగాలతో పాటు పలు ఇతర టీమ్‌లలో వందమంది వరకూ ఉద్యోగులను తగ్గించనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 2022 నుంచి ఇప్పటివరకు అమెజాన్ 27 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. జూన్‌లో దాదాపు 100 మంది ఉద్యోగులపై వేటు వేసింది.రానున్న రోజుల్లో మరింత మందిని తొలగించేందుకు అమెజాన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఖర్చు తగ్గింపు ప్రణాళిలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 14,000 మందిని తగ్గించాలని యోచిస్తోంది. అంటే దాదాపు 13 శాతం అన్నమాట.ఈ ఏడాది ప్రారంభంలో మెటా 3 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించింది. కాగా, ప్రసూతి, మెడికల్ లీవ్‌లో ఉన్నవారినీ తొలగించారని విమర్శలు వచ్చాయి. సెర్చింజన్ దిగ్గజం గూగుల్.. క్లౌడ్, పీపుల్ ఆపరేషన్స్, సేల్స్ తదితర విభాగాల్లో వందల మంది ఉద్యోగులను తొలగించింది. ఏఐ కారణంగానే ఈ నిర్ణయమని తెలిపింది. లేఆఫ్స్‌తో ఉద్యోగుల గుండెల్లో ఏఐ గుబులు నెలకొంది. ఎప్పుడు ఎలాంటి వార్త వినాల్సి వస్తుందోనని భయంతో వణికిపోతున్నారు టెకీలు.ఖ

## ఆపరేషన్ తందూర్ కోరుకున్నాం : ఎంపీ రామశంకర్ రాజ్‌భర్




పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజలు ఆపరేషన్ తందూర్ కోరుకున్నారని, ఆపరేషన్ సిందూర్ కాదు అని ఎంపీ రామశంకర్ రాజ్‌భర్ అన్నారు. లోక్‌సభలో చర్చ సమయంలో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ సమయంలో చనిపోయిన వంద మంది ఉగ్రవాదుల్లో.. పెహల్గామ్ ఉగ్రదాడి నిందితులు ఉన్నారా అని ఆయన ప్రశ్న వేశారు.న్యూఢిల్లీ: ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ లోక్‌సభలో చర్చ జరిగింది. ఆ చర్చలో సమాజ్‌వాదీ పార్టీ నేత ఎంపీ రామశంకర్ రాజ్‌భర్ మాట్లాడారు. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశం ఆపరేషన్ తందూం కోరుకుందన్నారు. ఆ దాడికి కారణమైన ఉగ్రవాదులను రోస్ట్ చేయాలని దేశ ప్రజలు కోరుకున్నట్లు తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆశించలేదన్నారు. ప్రభుత్వం సరైన రీతిలో చర్యలు తీసుకునేందుకు విఫలం అయ్యిందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో జరిగిన జాప్యాన్ని ఆయన ప్రశ్నించారు. మూడు రోజుల్లో చేపట్టాల్సిన మిషన్‌ను ఎందుకు 17 రోజులు ఆలస్యంగా చేపట్టినట్లు ఆయన నిలదీశారు. పెహల్గామ్ అటాక్ పట్ల దేశ ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, ఆపరేషన్ సింధూర్ కాదు.. ఆపరేషన్ తందూర్ కోసం ప్రజలు ఎదురుచూశారన్నారు. సిందూర్ సమయంలో చనిపోయిన వంద మంది ఉగ్రవాదుల్లో.. పెహల్గామ్ ఉగ్రదాడి నిందితులు ఉన్నారా అని ఆయన ప్రశ్న వేశారు.శివసేన (యూబీటీ) ఎంపీ అరవింద్ సావంత్ మాట్లాడుతూ.. ఎన్నికలు జరగనున్న బీహార్‌కు వెళ్లారని, కానీ పెహల్గామ్‌కు ఎందుకు వెళ్లలేదని ప్రధాని మోదీని ఆయన ప్రశ్నించారు. మణిపూర్‌కు కూడా ఇంత వరకు ఎందుకు వెళ్లలేదన్నారు. దీని పట్ల మీరేమైనా సిగ్గుపడుతున్నారా అని ఆయన ప్రశ్నించారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ పట్ల అమెరికా అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని ఎందుకు ట్విట్టర్‌లో పోస్టు చేయడం లేదని ప్రధాని మోదీని అడిగారు. అమెరికా అధ్యక్షుడి ముందు మీరు నిలబడినప్పుడు మీ ఎత్తు 5 ఫీట్లకు తగ్గుతుందని, మీ ఛాతి 56 ఇంచుల నుంచి 36 ఇంచులకు కుంచించుకుపోతుందని విమర్శించారు. అమెరికా అధ్యక్షుడంటే మీరెందుకు అంత భయపడుతున్నారని కళ్యాణ్ బెనర్జీ అడిగారు.స్వతంత్ర్య ఎంపీ పప్పూ యాదవ్ మాట్లాడుతూ.. పెహల్గామ్ ఉగ్రదాడికి కారణమైన ఉగ్రవాదులను ప్రభుత్వం ఇంత వరకు ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. నెల రోజులు దాటినా వాళ్లను పట్టుకోలేదంటే, అప్పుడు దేశం సురక్షితమైన చేతుల్లో లేదని అర్థం అవుతోందన్నారు. కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ.. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ ఐక్యంగా ఉందని, మే 7 నుంచి 10వ తేదీ మధ్య జరిగిన ఆపరేషన్‌తో పాక్ ఉగ్రవాదాన్ని ఎంత వరకు కట్టడిచేయగలిగామని ఆయన ప్రశ్నించారు.ఆపరేషన్ సిందూర్‌తో ఏం సాధించామో ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేకపోయిందని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ అన్నారు. పెహల్గామ్ ఉగ్రవాద దాడికి పాల్పడిన ఉగ్రవాదులు బ్రతికున్నారా లేక హతమయ్యారా అని ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా ఏం సాధించామో ప్రధాని మోదీ స్వయంగా పార్లమెంట్‌లో వెల్లడించాలన్నారు. మీరు ఓట్ల కోసం రాజకీయాలు చేస్తారని, ప్రధాని మోదీ దేశ సంక్షేమం కోసం రాజకీయాలు చేస్తారని బీజేపీ ఎంపీ రాజీవ్ రంజన్ సింగ్ అన్నారు. తన ప్రసంగంలో కాంగ్రెస్ నేత గగోయ్.. ఒక్కసారి కూడా పాకిస్థాన్ చర్యను ఖండించలేదని పేర్కొన్నారు.